**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

AP VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు  శుక్రవారం 17-10-2025  సంపుటి : 11  సంచిక : 246  పేజీలు : 8  వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి

డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం

ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశం

గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది

రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం

కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం



కర్నూలు,అక్టోబరు16: జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. ఢిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది.



ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి.

# సూపర్ జీఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే

21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు

మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం

కర్నూలు సభలో సిఎం చంద్రబాబు ప్రశంసలు



కర్నూలు,అక్టోబరు16: సూపర్ జీఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ఇది ప్రారంభం మాత్రమే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు దసరా ప్రయోజనం పొందుతున్నారు. మీరు జీఎస్టీ 2.0తో లబ్ధి పొందు తున్నారా? లేదా? అని సభకు హాజరైన ప్రజలను చంద్రబాబు అడిగారు. లబ్ధిపొందినవారు చప్పట్లు కొట్టాలంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. సూపర్ సేవింగ్స్ అనేది ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు ఉంటాయి. 25 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ.. సీఎంగా, పీఎంగా ప్రజా సేవలో ఉన్నారు. 21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు. సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా ప్రధాని ఉన్నారని ప్రశంసలు కురిపించారు. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు. చాలా మంది ప్రధానమంత్రులతో నేను కలిసి పనిచేశాను. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు చంద్రబాబు అన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.10 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. సరైన సమయంలో ప్రధాని మోడీ.. దేశానికి సరైన నాయకుడిగా ఉన్నారని ప్రశంసలు కురిపించిన ఆయన.. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు.. చాలా మంది ప్రధానమంత్రులతో కలిసి పనిచేశారు.. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు చంద్రబాబు.. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు.. నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో మనం 11వ స్థానం నుండి నాల్గో స్థానానికి ఎదిగామన్నారు.. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ మన సైనిక బలాన్ని నిరూపించింది.. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు..

# తిరుగలేని శక్తిగా భారత్ అభివృద్ధి

దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత

మోడీపై ప్రశంసలు కురిపించిన మంత్రి లోకేశ్

కర్నూలు,అక్టోబరు16: ప్రధాని మోదీ భారత్‌ను తిరుగులేని శక్తిగా మారుస్తున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగసభలో లోకేశ్ ప్రసంగించారు. పలు సినిమాల్లోని డైలాగులు చెబుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. 'పహల్గాం దాడి తర్వాత 'నమో' దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరిగింది. అమెరికా సుంకాలు పెంచితే పెద్ద దేశాలే వణికిపోయాయి. కానీ, నమో స్టైలే వేరు. పేద, మధ్యతరగతి ప్రజలపై జీఎస్టీ భారం తగ్గించారు. దసరా-దీపావళి కలిసి వస్తే ఎలా ఉంటుంది. అలాంటి పండగను దేశ ప్రజలకు అందించారని లోకేశ్ తెలిపారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన ఉయ్యాలవాడ పుట్టిన నేల ఇది.. కర్నూలు ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు అని చెప్పుకొచ్చారు. మన నమో అంటే విక్టరీ.. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే అని అన్నారు. గుజరాత్ సీఎంగా.. దేశ ప్రధానిగా 25 ఏళ్లు పూర్తి చేస్తున్నారని తెలిపారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీది అంటూ మంత్రి కొనియాడారు. మోదీ కొట్టిన దెబ్బకు పాక్ దిమ్మ తిరిగిందన్నారు. ట్రంప్ టారిఫ్‌తో పలు దేశాలు వణికినా మోదీ బెదరలేదని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు సూపర్ సేవింగ్ అయ్యిందన్నారు. పేద ప్రజల చిరునవ్వే మోదీకి పండుగన్నారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీదే అని వెల్లడించారు. జీఎస్టీ తగ్గింపుతో రూ.8వేల కోట్ల ఆదాయం కోల్పోతామని చెప్పినా.. పేదలకు మంచి జరుగుతుందని సీఎం అన్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ బు+-లలెట్ ట్రైన్ సర్కార్ కేంద్రంలో, రాష్ట్రంలో ఉందన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులు, రైల్వే, హైవే ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయని చెప్పారు. భారత్ 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి కారణం ప్రధాని మోదీనే అని అంటూ ప్రధానిపై మంత్రి లోకేశ్ ప్రశంసల వర్షం కురిపించారు. కాగా... జిల్లాలో ప్రధాన మంత్రి నరేంద్ర పర్యటన కొనసాగుతోంది. శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శనం అనంతరం నన్నూరులో 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్' బహిరంగసభలో పాల్గొన్నారు ప్రధాని. ఈ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ పాల్గొన్నారు.



# ఏపిలో పర్యటించడం అదృష్టంగా భావిస్తున్న

మల్లికార్జునుడి ఆశీర్వాదం పొందడం ఆనందంగా ఉంది

ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,అక్టోబర్16: ఏపీలో పర్యటించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీర్వాదం పొందడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలను బలోపేతం చేసి.. పౌరులను శక్తిమంతం చేసేలా అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కనెక్టివిటీని పెంచే కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణమన్నారు. ఏపీ స్వాభిమాన సంస్కృతి భూమి.. విజ్ఞానశాస్త్రం.. ఆవిష్కరణల కేంద్రం కూడా. స్వచ్ఛశక్తి నుంచి సంపూర్ణ శక్తి ఉత్పత్తి వరకు భారత్ కొత్త రికార్డులు సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా మల్టీమోడల్ మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామాల నుంచి నగరాలు, నగరాల నుంచి పోర్టుల వరకు కనెక్టివిటీపై దృష్టి పెట్టాం. భారత్, ఆంధ్రప్రదేశ్ వేగం, సామర్థ్యాన్ని ప్రపంచం చూస్తోందని మోదీ పేర్కొన్నారు.




# ప్రధాని మోదీని కర్మయోగిగా చూస్తాం: పవన్ కల్యాణ్

కర్నూలు, అక్టోబరు16: దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని ఓ నిజమైన కర్మయోగిగా చూస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ధర్మాన్ని పాటిస్తూ కర్మను పాటించే నాయకుడు మోదీ అని ప్రశంసించారు. ఇవాళ(గురువారం) కర్నూలు జిల్లాలోని నన్నూరులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్' బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు.మోదీ దేశాన్ని మాత్రమే కాదని.. రెండు తరాలను నడుపుతున్నారని కొనియాడారు. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్‌ని మోదీ తీసుకువచ్చారని కీర్తించారు. కూటమి 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తట్టుకుని మనం నిలబడాలని సూచించారు. మోదీ కేవలం ప్రభుత్వాన్ని మాత్రమే కొనసాగించడం లేదని.. రెండు, మూడు తరాల ప్రజలకు దిశా నిర్దేశం చేస్తున్నారని కొనియాడారు పవన్ కల్యాణ్.ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెడుతున్నారని ప్రశంసించారు. గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు దేశానికి ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కి వచ్చాయని ఉద్ఘాటించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాతో సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గటంతో ప్రజలు ఆదా చేసుకోగలుగుతారని వివరించారు. కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాలని ఆకాంక్షించారు. పెట్టుబడులు పరిశ్రమల నమ్మకాన్ని సడలించకుండా అంతా కలిసి ఉండి స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.




# భారత సైన్యం అసాల్ట్ రైఫిల్‌లకు సరికొత్త నైట్ సైట్..

ఢిల్లీ: భారత సైన్యం కోసం రక్షణ మంత్రిత్వ శాఖ కీలక ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు సైన్యానికి గాను 716 అసాల్ట్ రైఫిల్‌లకు సరికొత్త నైట్ సైట్‌లను అందించడానికి భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఒప్పందంపై సంతకం చేసింది. అనుబంధ ఉపకరణాలతో పాటు 7.62లీ51 మిమీ గాను 716 అసాల్ట్ రైఫిల్ కోసం నైట్ సైట్స్ కోసం రూ.659.47 కోట్లు కేటాయించినట్లు తెలిపింది. ఈ నైట్ సైట్‌లు తక్కువ కాంతిలో లేదా రాత్రిపూట సైనికుల సమర్థవంతంగా కాల్పులు జరపడానికి సహాయప డతాయి.అలాగే రైఫిల్ సమర్థవంతమైన పరిధిని పూర్తిగా ఉపయోగించుకునేలా చేస్తాయి. భారతదేశంలోనే ఈ నైట్ సైట్‌లను తయారు చేయడానికి ఓజస్ లిమిటెడ్, మెడ్‌బిట్ టెక్నాలజీస్ కన్సార్టియం ఒప్పందం కుదుర్చుకుంది. నైట్ సైట్లు స్టార్‌లైట్ పరిస్థితులలో కూడా 500 మీటర్ల సమర్థవంతమైన లక్ష్యాలను చేధిస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం రైఫిల్‌కు అమర్చబడిన నైట్ సైట్స్ గణనీయమైన మెరుగుదలలను అందిస్తాయన్నారు.ఈ ఒప్పందం 51 శాతానికిపైగా దేశీయ రక్షణ తయారీలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ఇది దేశీయ రక్షణ పరిశ్రమ సామర్థ్యాలను పెంచుతుంది.



## సంపాదకీయం

శుక్రవారం 17-10-2025

## వెండితెర వెలుగులే బెటర్.

సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి  అడుగుపెట్టడం మన దేశంలో కొత్త కాదు. ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలిత వంటి దిగ్గజాలు వెండితెరపై తమ ఇమేజ్‌ను రాజకీయ విజయాలుగా మలచుకున్నారు. అయితే, ఈ గ్లామరస్ ప్రయాణంలో విజయ శిఖరాలను చేరుకున్నవారు కొందరైతే, క్షేత్రస్థాయి రాజకీయాల కష్టాలు, ఆర్థికపరమైన ఇబ్బందులతో నిరాశకు గురైనవారు ఎంతో మంది ఉన్నారు. రాజకీయాల వల్ల నష్టం తప్ప లాభం లేదని భావించేవారు ఈ మధ్య పెరుగుతున్నారు. తాజాగా కేరళకు చెందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ .., బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు ఈ వాస్తవాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయి.కేరళ నుంచి బీజేపీ తరఫున గెలిచి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందిన సురేశ్ గోపీ, రాజకీయాల్లో లాభం కంటే నష్టమే ఎక్కువని బహిరంగంగా ప్రకటించడం సంచలనం సృష్టించింది. సినిమాలు చేసుకుంటే మంచి ఆదాయం ఉండేదని, కానీ రాజకీయాల్లోకి వచ్చాక ఆదాయం తగ్గిపోయిందని, అవసరాలు తీరడం లేదని ఆయన వాపోయారు. మంత్రి పదవిని వదిలేసి మళ్లీ సినిమాల్లోకి వెళ్లాలని యోచిస్తున్నట్లు చెప్పడం, రాజకీయ జీవితంపై ఆయనకున్న అసంతృప్తిని తెలియజేస్తుంది.దీనికి కొనసాగింపుగా, హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నుంచి లోక్‌సభకు ఎన్నికైన కంగనా రనౌత్  కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని పోల్చుతూ.. రాజకీయం చాలా కష్టమని, పైగా ఇందులో ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువని నిట్టూర్చారు. ఒక నిజాయితీపరుడైన ఎంపీకి వచ్చే జీతం తమ నియోజకవర్గాల్లో పర్యటనలు, పీఏల జీతాలు, ఇతర అవసరాలకు సరిపోవడం లేదని, లక్షల్లో ఖర్చవుతోందని ఆమె వివరించారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే నిజాయితీగా ప్రజా సేవ చేసేందుకు ఎవరూ ముందుకు రారని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ స్థాయి సమస్యలను కూడా తమ వద్దకు ప్రజలు తీసుకొస్తున్నారని, వాటిని సొంత డబ్బుతో పరిష్కరించమని అడుగుతున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.సినిమా రంగంలో నటులు భారీ పారితోషికాలు అందుకుంటారు. వారికి ఉండే ప్రజాదరణ, స్టార్‌డమ్ తక్కువ కాలంలోనే కోట్లలో ఆదాయాన్ని ఆర్జించి పెడుతుంది. అదే సమయంలో, రాజకీయాలు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రతినిధులకు ఆదాయం కంటే ఖర్చులే అధికం. సినిమా స్టార్‌గా ఒక్క సినిమాకు కోట్లు తీసుకునేవారు, రాజకీయాల్లోకి వచ్చాక జీతం, అలవెన్సులు మాత్రమే ప్రధాన ఆదాయ వనరుగా ఉంటాయి. ఇది వారి మునుపటి ఆదాయంతో పోలిస్తే చాలా తక్కువ. ప్రజాప్రతినిధి అయిన తర్వాత నియోజకవర్గంలో పర్యటనలు, కార్యకర్తలను, ప్రజలను కలుసుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడానికి అయ్యే ఖర్చులు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉంటాయి. నటులకు తెరపై ఉండే గ్లామర్, రాజకీయాల్లో కనిపించదు. ఇక్కడ నిజమైన ప్రజాసేవ, క్షేత్రస్థాయి కష్టాలు, రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయి. సినిమాలు, రాజకీయాలు రెండూ సమయాన్ని, శక్తిని డిమాండ్ చేస్తాయి. సినిమా పారితోషికం కోసం కొంత సమయం కేటాయించి, రాజకీయాలకు పూర్తి న్యాయం చేయలేకపోవడం, లేదా పూర్తిగా సినిమాలను వదులుకోలేకపోవడం వంటి సందిగ్ధత కూడా వారిలో ఆందోళన కలిగిస్తుంది.సురేశ్ గోపీ, కంగనా రనౌత్ వంటి ప్రముఖ నటుల వ్యాఖ్యలు? వెండితెర వెలుగులు, రాజకీయాల క్లిష్టత మధ్య ఉన్న ఆర్థిక, వాస్తవ వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గోపి కేరళ నుండి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు, బిజెపి అనుభవజ్ఞుడైన సి సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రివర్గంలో తన స్థానంలో నియమించాలని సిఫార్సు చేశారు. మాస్టర్ రాజకీయ సహకారాలను ఆయన హైలైట్ చేస్తూ "నన్ను తొలగించిన తర్వాత సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రిగా చేయాలని నేను నిజాయితీగా చెబుతున్నాను. ఇది కేరళ రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయంగా మారుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. 1994లో సిపిఐ(ఎం) కార్యకర్తలు చేసిన దాడిలో రెండు కాళ్లను కోల్పోయిన రాజకీయ హింస నుండి బయటపడిన మాస్టర్, ఉత్తర కన్నూర్ రాజకీయాల్లో మంచి పేరు సంపాదించారు.మలయాళ సినిమా రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరైన సురేష్ గోపి 2016 అక్టోబర్‌లో బిజెపిలో చేరారు. 2024లో త్రిసూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుండి, గోపి తన సినీ కెరీర్‌ను చాలావరకు నిలిపివేశారు, కానీ తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే నటనకు తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు అనేకసార్లు వ్యక్తం చేశారు.ప్రజా జీవితంలో నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేయాలంటే, ఆదాయం కంటే ఖర్చులే అధికంగా ఉండే ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో, తగినంత జీతం, అలవెన్సులు లేకపోవడం వల్ల నిస్వార్థ ప్రజాసేవకు అడ్డుగోడగా మారుతుందని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. సినిమా రంగం నుంచి వచ్చిన సెలబ్రిటీలకు ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోని ఈ ఖర్చుల తత్వం బోధపడుతున్నట్టు కనిపిస్తోంది.

# మల్లోజుల ఆయుధం ఎందుకు వదిలారు

ముంబై, అక్టోబరు 16,   మావోయిస్టు విప్లవోద్యమ చరిత్రలో దాదాపుగా ఒక శకం ముగిసినట్టే. మావోయిస్టు దళంలో కీలక నాయకుడిగా పని చేసిన మల్లోజుల వేణుగోపాల్ రావు ఆయుధాన్ని పక్కన పెట్టారు. ఇన్ని రోజులపాటు అడవిలో అన్నగా వెలుగొందిన అతడు ఇకపై జనజీవన స్రవంతిలో కనిపించబోతున్నాడు. దశాబ్దాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్ గడ్, బీహార్ రాష్ట్రాలలోని అటవీ ప్రాంతాలలో తలదాచుకుని.. సమాంతర ప్రభుత్వాలు నిర్వహించిన అతడు.. ఇకపై సెలవంటూ ఆయుధాన్ని వదిలిపెట్టాడు. ఉద్యమం ఎక్కడుందో.. అక్కడే నీ కూడు ఉందని నినాదాలు చేసిన అతడు.. ఇప్పుడు జనజీవన స్రవంతిలో కలిసిపోయాడు.మల్లోజుల వేణుగోపాలరావు దాదాపు 40 సంవత్సరాలపాటు పోరాటం చేశాడు. దట్టమైన అడవులను కేంద్రంగా చేసుకొని ఉద్యమాలు చేశాడు. ఎన్నో హింసాత్మక ఘటనలలో పాలుపంచుకున్నాడు. సాధారణ మావోయిస్టుగా దళంలోకి ప్రవేశించిన అతడు దినదిన ప్రవర్తమానంగా ఎదిగాడు. ఏకంగా కేంద్ర కమిటీ ని శాసించే స్థాయికి ఎదిగాడు. 1981లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన అతడు ఏటూరు నాగారం దళసభ్యుడిగా ఆయుధాన్ని చేత పట్టుకున్నాడు. పార్టీలో అంతకంతకు విరిగిపోయాడు. 1983లో డికేస్ జడ్పీ సభ్యుడిగా.. 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా.. 2005లో పొలిటి బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యాడు. గడచిన నాలుగు దశాబ్దల కాలంలో ఎన్నో హింసాత్మక ఘటనలలో పాలుపంచుకున్నాడు.. రాష్ట్ర పోలీసులకు, కేంద్ర దళాలకు కొరకరాని కొయ్యగా మారిపోయాడు.ఇటీవల కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఇందులో భాగంగా ఎంతోమంది మావోయిస్టులను అంతం చేసింది. దట్టమైన అడవులలో మావోయిస్టుల ఆనవాళ్లు లేకుండా చేస్తోంది. మావోయిస్టులకు పట్టు ఉన్న ప్రాంతాలలో కేంద్ర బలగాలు విస్తృతంగా దాడులు చేస్తున్న నేపథ్యంలో వారికి ఆవాసం అనేది లేకుండా పోయింది. దీంతో మావోయిస్టులు తుపాకులను పక్కన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఇటీవల హిడ్మా పేరుతో ఒక లేఖ విడుదలైంది. తుపాకులను వదిలిపెడతామని ఆ లేఖలో హిడ్మా పేర్కొన్నాడు. దీనిపై మావోయిస్టులలో భిన్న స్వరాలు వినిపించాయి. మావోయిస్టు సానుభూతిపరులు కూడా హిడ్మా లేఖను తప్పు పట్టారు. దీంతో మావోయిస్టులు తుపాకులను పక్కన పెట్టడం సాధ్యం కాదని అర్థమయిపోయింది. ఈ నేపథ్యంలోనే వేణుగోపాల్ రావు 60 మంది దళసభ్యులతో లొంగిపోతున్నట్టు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. . మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో వేణుగోపాలరావు తన 60 మంది దళ సభ్యులతో కలిసి లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్టు ప్రకటించారు. దీంతో మావోయిస్టు ఉద్యమానికి ఎదురు దెబ్బ తగిలినట్టు అయింది.

ఈ క్రమంలోనే మావోయిస్టులు ఇకపై జనజీవన స్రవంతిలో కలుస్తారని తెలుస్తోంది. కేంద్రం కూడా మావోయిస్టులతో శాంతి చర్చల ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. అటు కేంద్ర బలగాలు ముప్పేట దాడి చేస్తున్న నేపథ్యంలో ఊపిరి ఆడని పరిస్థితి మావోయిస్టులకు ఏర్పడింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో మావోయిస్టులు తుపాకులను పక్కన పెడుతున్నారు. వేణుగోపాలరావు జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత.. ప్రజా సమస్యల పరిష్కారానికి వేరే విధమైన ఉద్యమాలను చేపడతామని పేర్కొన్నారు. కాకపోతే అది శాంతియుత విధానంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# అధిష్ఠానాన్ని లైట్ తీసుకుంటున్న నేతలు

హైదరాబాద్, అక్టోబరు 16 తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి పదేళ్ల తర్వాత వచ్చింది. అయితే అధికారాన్ని నిలబెట్టుకోవాల్సిన నేతలు వీధిన పడుతున్నారు. చిల్లర గొడవలకు దిగుతున్నారు. అయితే పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ ను అధినాయకత్వం నియమించినప్పటికీ నేతల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని పిస్తుంది. గతంలో ఉన్న ఇన్ ఛార్జిగా ఉన్న దీపాదాస్ మున్షీని తొలగించిన పార్టీ నాయకత్వం గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండే మీనాక్షి నటరాజన్ ను ఇన్ ఛార్జిగా నియమించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన మంత్రులే గొడవ పడుతుండటం కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను అయోమయానికి గురి చేసింది .. దీంతో మీనాక్షి నటరాజన్ కు కూడా నేతలు వెరవకుండా తమకు తోచినట్లే వ్యవహరిస్తున్నారంటున్నారు. నేతల్లో సఖ్యత కొరవడింది. ప్రభుత్వంలో మంత్రుల మధ్య కూడా సమన్వయం కనిపించడం లేదు. చిన్న చిన్న వాటికి వారు గొడవలకు దిగుతున్నారు. మీడియాకు ఎక్కుతున్నారు. మంత్రుల తీరుపై పార్టీ నాయకత్వం ఆగ్రహంగా ఉందని అంటున్నా మీనాక్షి నటరాజన్ మాత్రం ఎలాంటి నష్టనివారణ చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినపిస్తున్నాయి. ఒకవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరిగే అవకాశముండటంతో వరసగా మంత్రులు గొడవలకు దిగడం పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదు... మీనాక్షి నటరాజన్ రాహుల్ కోటరీలో కీలకమైన నేత కావడంతో ఆమె పార్టీని సెట్ చేశారని అనుకున్నారు. ఆమె సాదాసీదాగానే ఉంటున్నారు. జీవనశైలి ఇక్కడ ముఖ్యం కాదు. పార్టీని గాడిలో పెట్టడం ముఖ్యమన్నది మీనాక్షి నటరాజన్ మర్చిపోతు న్నారన్నకామెంట్స్ వినపడుతున్నాయి. మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్ లో బయోకెమిస్ట్రీలో పీజీ చేశారు. ఇండోర్ లో చదువుకుంటూనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ సింప్లిసిటీని చూసి ఆమె కూడా అదే పార్టీని ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ విభాగమైన ఎన్.ఎస్.యూ.ఐ లో పనిచేశారు. తర్వాత 2008లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.2009 ఎన్నికల్లో మందసౌర్ నుంచి పోటీ చేసి మీనాక్షి నటరాజన్ విజయం సాధించారు. గతంలో 2024, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయి 2024 లో విజయం సాధించి ఎంపీగా ఎన్నికయ్యారు. రాహుల్ టీం లో ఒక సభ్యురాలిగా చేరారు. రాహుల్ గాంధీకి నమ్మకమైన నేతగా పేరుపొందారు. అయినా సరే నేతలు మాత్రం ఎటువంటి జంకు లేకుండా పార్టీ పరువును వీధికెక్కిస్తున్నారు. మంత్రులే కాదు ఎమ్మెల్యేలు కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసి పార్టీని ఇరకాటంలోకి నెడుతున్నారు. మీనాక్షి నటరాజన్ నేరుగా ఇక్కడి విషయాలను రాహుల్ గాంధీకి చేరవేసే చొరవ ఉన్నప్పటికీ ఆమె ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో

రోజుకో రగడ పార్టీని ప్రజల్లో నవ్వుల పాలు చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు అధికారంలో కాంగ్రెస్ ఉంటుందని చెబుతున్నప్పటికీ పార్టీ నేతలు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఎక్సైజ్ పాలసీని సమీక్షించాలని కోమటిరెడ్డి కోరారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుకునేలా లిక్కర్ సిండికేట్లు వ్యవహరిస్తున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం వేళ మద్యం దుకాణాలు తెరిచి ఉండటంతో పగలు, రాత్రనక మద్యం తాగుతూ ఆర్థికంగా కుటుంబాలు నలిగిపోతున్నాయని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అందుకే సాయంత్రం వేళల్లో మాత్రమే మద్యం షాపులు తెరిచేలా ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని మార్చాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో మాత్రం తాను ఊరిలో వైన్ షాపునకు అనుమతిచ్చే ప్రసక్తి లేదని తెలిపారు. ఊరి బయట వైన్ షాపులు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై తాను ప్రభుత్వంతో మాట్లాడతానన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం విషయంలో తాను రాజీపడబోనని చెప్పారు.

# ప్రశాంత్ అస్త్ర సన్యాసం

పాట్నా అక్టోబరు 16, ప్రశాంత్ కిశోర్.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమైన పేరే.. ముద్దుగా పీకేగా పిలుచుకునే ఇతను మాజీ ఎన్నికల స్ట్రాటజిస్టు. 2014లో కేంద్రంలో బీజేపీ గెలవడానికి, తెలంగాణలో బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ గెలవడానికి పనిచేశారు. 2019లో ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీని గెలిపించారు. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల తరఫున పనిచేశారు. అయితే ఇప్పుడు బిహార్‌లో సొంత పార్టీ పెట్టారు. జన్‌సురాజ్ పార్టీ పేరుతో మూడేళ్ల క్రితమే పార్టీని ప్రారంభించారు. అయితే ఎన్నికల వ్యూహకర్త అయిన పీకే.. బిహార్‌లో ఇప్పుడు తన పార్టీ గెలుపును మాత్రం అంచనా వేయలేకపోతున్నారు. ఒంటరిగా అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగిన పీకే.. తాను మాత్రం ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించారు.ప్రశాంత్ కిశోర్ రాఘోపూర్, కర్గహార్ నియోజకవర్గాల్లో ఏదో ఒకస్థానం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. కానీ ఆయా స్థానాల్లో చంచల్ సింగ్, రితేష్ రంజన్ పాండేను జన్ సురాజ్ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించారు. దీంతో ఆయన పోటీ చేయరని స్పష్టమైంది. దగ్గుబా టి, ప్రసారం వంటి ప్రముఖ ప్రభుత్వ విద్యార్థులు, కార్యకర్తల ఆధారంగా తిరువనంతపురంను బలపరిచేందుకు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నిస్తుండడం రాజకీయ వ్యూహం యొక్క కీలకమయిన అంశమని అభిప్రాయ వ్యతిరేకులు పేర్కొంటున్నారు. ఎన్డీయే కూటమి ఈ ఎన్నికల్లో ఘోరమైన ఓటమి భవిష్యత్తును ఎదుర్కోవాల్సి ఉందన్న ధీమా ఆయన వ్యక్తం చేశారు. జన్ సురాజ్ పార్టీ ప్రధాన లక్ష్యం ఆరు రాష్ట్రాల్లో 150 స్థానాలకు పైగా సాధించడం. ఒక సీటు కూడా తగ్గితే విజయం లేనిట్టేనని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమూహాల ప్రతినిధిత్వానికి ప్రాధాన్యత కల్పించారు, అందులో అతి పిన్న వర్గాలు, మైనారిటీలు, యువత ప్రాముఖ్యత పొందాయి. ప్రశాంత్ కిశోర్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూనే నాయకత్వంలో వ్యూహాత్మక మార్గదర్శకుడిగా వ్యవహరిస్తామని తెలుస్తోంది. ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనకపోయినా, జన్ సురాజ్ పార్టీని బలపరచడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ స్థితిగతులు బిహార్ రాజకీయ వేదికపై జన సురాజ్ పార్టీకి కొత్త మైలురాయిగా నిలుస్తాయి.

# 18న గ్రూప్ 2 నియామక పత్రాలు

హైదరాబాద్, అక్టోబరు 16  తెలంగాణ గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు సంబంధించిన తుది ఫలితాలు సెప్టెంబర్ 28న విడుదలైన సంగతి తెలిసిందే. మొత్తం 783 పోస్టులకు గానూ 782 పోస్టులకు ఎంపిక జాబితాను టీజీపీఎస్సీ విడుదల చేసింది. మిగిలిప ఒక పోస్టు మాత్రం భర్తీ కాలేదని, విత్ హెల్డ్‌లో పెట్టినట్లు వెల్లడించింది. మొత్తం 16 శాఖల్లో 18 రకాల పోస్టులకు సంబంధించి టీజీపీఎస్సీ గ్రూప్ 2 తుది ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇక గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించేందుకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేస్తుంది.. తాజా ప్రకటన మేరకు గ్రూపు 2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు అక్టోబరు 18వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా నియామక పత్రాలు అందించనున్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఆ రోజు సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం సచివాలయంలో సమీక్ష జరిపారు. ఈ నియామకాల్లో సాధారణ పరిపాలన, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీరాజ్, వాణిజ్య పన్నుల శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నారు. అందువల్ల ఆయా శాఖల కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులతోపాటు వారి కుటుంబసభ్యులు కూడా ఈ కార్యక్రమానికి అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు.కాగా టీజీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను 2022లో విడుదల చేయగా, 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో రాతపరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,49,964 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఆఫ్‌లైన్ విధానంలో జరగడంతో ఓఎంఆర్ పత్రాల్లో లోపాలు, బబ్లింగ్ సరిగా చేయకపోవడం వంటి కారణాలతో దాదాపు 13,315 మందిని కమిషన్ అనర్హులుగా ప్రకటించింది. మిగిలిన 2,36,649 మంది అభ్యర్థుల జనరల్ ర్యాంక్ లిస్ట్ (మార్కులతో సహా)ను మార్చి 11న విడుదల చేసింది. గత నెలలో తుది జాబితాను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ లిస్టులోని వారందరికీ మరో 3 రోజుల్లో నియామక పత్రాలు అందించనున్నారు.

# పాకిస్తాన్ కు ఓ వైపు.. అమెరికా..మరో వైపు చైనా

హైదరాబాద్, అక్టోబరు 16, యుద్ధం జరిగిన ప్రతీసారి భారత్ చేతిలో చావుదెబ్బతింటోంది మన దాయాది దేశం. యుద్ధంలోనే కాదు క్రికెట్‌లోనూ అదే పరిస్థితి. వాపును చూపుకుని బలుపుగా భావిస్తూ భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతుంది.. దెబ్బ కొట్టగానే కాళ్ల బేరానికి వస్తోంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్ దెబ్బకు ఎయిర్ బేస్‌లకు ప్యాచ్ వర్క్ చేసుకుంటున్న పాకిస్తాన్‌కు ట్రంప్ అండగా నిలిచారు. మొన్నటి వరకు చైనా అండ చూసుకుని ఎగిరెగిరి పడిన పాకిస్తాన్.. ఇప్పుడు అమెరికా అండతో భారత్‌పై రివెంజ్ తీసుకోవాలని భావిస్తోంది.పాకిస్తాన్ ఇప్పటివరకు చైనా మద్దతుతో నిలబడింది. అయితే 2025లో, పాక్ కొత్త వ్యూహంగా అమెరికా చేతితో డీల్ చేసేందుకు యత్నిస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీన్ని సుదీర్ఘ కాలంగా మాదిరిగా భావించి, అమెరికా కూడా పాకిస్థాన్ వ్యూహాల్లో మరింత పలకరించటం కనిపిస్తోంది. అయితే, అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ మామూలోడు కాదని, అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తి కాబట్టి, పాక్ మరోసారి తప్పుకోకపోతుందని భావిస్తున్నారు.పాక్ చైనాతో కూడిన ఒప్పందాలు, ఆర్థిక సహకారాలు పెద్ద మొత్తంలో ఉన్నా, పాకిస్తాన్ అంతర్గతంగా సవాళ్లు ఎదుర్కొంటుంది. పెరిగిన అప్పులు, రాజకీయ అస్థిరతలు తలనొప్పులుగా మారాయి. అందువల్ల, పాక్ అల్టర్నేటివ్ మద్దతుల కోసం అమెరికాను కోరుతోంది. అయితే, అమెరికా?పాక్ డీల్ లో అమెరికా దృష్టి మరింత కఠినపడి, పాక్ ప్రవర్తనపై కట్టుదిట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయి, అంటే పాక్ ఈసారి మరల పొరపాటు చేయటం దీర్ఘకాలంలో దుష్పరిణామాలు కలుగజేయవచ్చు.పాకిస్తాన్ వ్యూహాలు భారత భద్రతా విశ్లేషకులకు పెద్ద సవాలు. ప్రస్తుతం, పాక్?చైనా సంబంధాల మధ్య తాత్కాలిక మార్పులు వస్తున్నప్పటికీ, ఇండియా కీలక కారణంగా మిగిలి ఉంటుందని అంచనా. భారతం తన భద్రతా పథకాలను మరింత గట్టి చేస్తూ, అంతర్జాతీయ మైదానంలో కొత్త చట్టాలు, దృఢత చూపించాల్సి ఉంటుంది. ట్రంప్ మాదిరి కట్టుదిట్ట నేత నేతృత్వం కారణంగా, అమెరికా?భారత్?ఇతర మైత్రి సంబంధాలు పాకిస్తాన్ వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీలకం అవుతాయి.పాక్?భారత్ మధ్య భవిష్యత్ గణనీయమైన మార్పులు చూస్తామని సూచిస్తున్నారు. పాక్ ఇప్పుడు అమెరికా చేతితో ప్రయోగాలు చేస్తుండగా, భారత్ దీన్ని గమనించి సహజ ప్రతిస్పందన చర్యలను పలు మెలకువలతో చేర్పించాల్సి వస్తుంది.

# ఐటీడీఏ కార్మికుల ఆందోళన

అదిలాబాద్, అక్టోబరు 16 ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయం ముందు గత కొద్దిరోజులుగా ఆశ్రమ పాఠశాలలో పనిచేసే డైలీ  వేజ్ వర్కర్స్ ధర్నా చేస్తున్నారు. వారంతా ఇప్పుడు  నిరవధిక సమ్మె చేపట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేసే రోజువారీ కార్మికులు,  కాంట్రాక్ట్ వర్కర్స్ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ ?చస్తున్నారు.  నిరవధిక సమ్మె చేపట్టి ఆందోళన కొనసాగిస్తున్నారు.  ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్,  కాంట్రాక్ట్ వర్కర్స్ సిబ్బంది తాము గత కొన్నేళ్లుగా పనిచేస్తున్నప్పటికీనీ చాలి చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.  తమకు ఉద్యోగ భద్రత కూడా లేదంటూ నాలుగు నెలలకోసారి ఇచ్చే వేతనాలు కూడా సరిపోవడం లేదంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం 64 జీవోను విడుదల చేసిందని, ఆ జీవోను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.  దినసరి ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు, ఐటీడీఏ డైలీ వైస్ వర్కర్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు కొడప మధునమ్మ, ఐటిడిఏ డైలీ వైస్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్, మరియు ఆదిలాబాద్ అమెజ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ లు ఏబీపీ దేంతో తమ ఆవేదన వెలిబుచ్చారు.  గత 43 రోజులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సమ్మె కొనసాగుతోందని, ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయం ముందు 3 రోజులుగా 72గంటల నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని, ప్రభుత్వం గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న తమని గుర్తించాలని తమ విద్యార్థులకు సేవలు అందించే విధంగా తమకు ఉద్యోగ భద్రత తో పాటు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఐటిడిఏ కార్యాలయం ముందు రాత్రి పగలు ఇక్కడే ఉంటూ రాత్రుల్లోనూ ధర్నా నిర్వహించడం జరిగిందని, అయినా ఏమాత్రం తనని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను పట్టించుకోవాలని.. ఆదుకోకపోతే తాము ఎలా బతకాలని వారు ప్రశ్నిస్తున్నారు.  ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి తమకి ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనం పెంచి తమని ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

# అక్షరమే ఆయుధంగా నిజాం నిరంకుశత్వంపై పోరాడిన కలం వీరుడు షోయబుల్లాఖాన్

## -నేడు ఆయన జయంతి



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )అక్షరాన్ని అగ్నికణంలా మార్చి రజాకార్ల రాక్షసత్వంపై ఓ కలం వీరుడు కదమ్ తాల్ చేశాడు.. నిప్పుకణికల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణకుపుట్టించాడు..ఆయనే షహీద్ షోయబుల్లా ఖాన్. హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన తెలంగాణ నిప్పు రవ్వ షోయబుల్లా ఖాన్ . 1948 అగస్ట్ 22న కాసీం రజ్వీ గుండాలు షోయబుల్లాఖాన్ ను అంతం చేశాయి. ఈ రోజు ఖాన్ జయంతి సందర్భంగా ఆయన వీరోచిత పోరాటాన్ని తెలుసుకుని స్ఫూర్తి పొందుదాం.నిరంకుశత్వానిదే నిర్బంధమయితే అక్షరమే ఆయుధమవుతుంది. కత్తుల కోలాటంపై కలం కన్నెర్ర చేస్తుంది. ఆ కలానికి షహీద్ షోయబుల్లాఖాన్ ఖలేజా తోడయితే పెత్తనాన్ని ధిక్కరించే స్వేఛ్ఛాగీతం పురుడు పోసుకుంటుంది. పీడనను ఎదురించే పిడికిళ్లు బిగుసుకుంటాయి.ఒక్క సిరాచుక్కతో లక్షమెదళ్లలో తిరుగుబాటు బీజాలు మొలకెత్తుతాయి. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించారు. తండ్రి హబీబుల్లాఖాన్. నిజాం ప్రభుత్వంలో రైల్వేలో పనిచేస్తుండడంతో హైదరాబాద్ కు బదిలీ అయ్యింది. తల్లి లాయహున్నీసా బేగం. షోయబుల్లాఖాన్ వీరికి ఏకైక సంతానం. వీరి కుటుంబం ఉత్తరప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది.ఉస్మానియా యూనివర్సిటీలో షోయబుల్లా ఖాన్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు.తెలంగాణ అగ్నిగోళంలా మండుతోన్న కాలమది.

దొరల దోపిడీ సాగదంటూ సామాన్యుడు సమరం సాగిస్తున్న సమయమది. రజాకార్ల రాక్షసత్వాన్ని ఎదురిస్తూ హైదరాబాద్ లో రగల్ జెండా రెపరెపలాడుతున్న రోజులవి. సరిగ్గా అప్పుడే గుండెల నిండా ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుంచి షోయబుల్లా ఖాన్ బయటకొచ్చాడు. తాను చదివిన చదువుకు కోరుకుంటే ఏ ఉద్యోగమైనా కాళ్ల దగ్గరకే వచ్చేది. నిర్బంధాన్ని ప్రశ్నించే ధైర్యం నరనరాన పాకుతుంటే.. తలదించుకుని ఉద్యోగం చేయాలా? అందుకే అక్షరాన్ని ఆయుధంగా మార్చి నియంతృత్వంపైనే సమరం చేయాలనుకున్నాడు ఖాన్. జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు..ఉర్దూ అధికార భాషగా ఉన్న ఆ కాలంలో పత్రికలన్నీ నిజాంకు అనుకూలంగా ఉండేవి, ఏవో ఒకటి రెండు పత్రికలు తప్ప. షోయబుల్లాఖాన్ అలాంటి పత్రికనే ఎంచుకున్నాడు. తేజ్ అక్బార్ లో చేరాడు. రజాకార్లు, భూస్వాముల ఆగడాలపై ప్రతీరోజూ అక్షరాలను ఎక్కుపెట్టాడు. ప్రశ్నించే ధైర్యాన్ని ప్రజలకు అందించాడు..అందుకే తేజ్ అక్బార్ ను నిజాం ప్రభుత్వం నిషేధించింది. కణకణమండుతోన్న నిప్పుకణిల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు అవకాశం ఇవ్వడానికి రయ్యత్ ముందుకొచ్చింది. అక్కడ షోయబుల్లాఖాన్ ఆవేశానికి అక్షరాలు కట్టలు తెంచుకున్నాయి. ఆ కలంపోటు నిజాంను ఉక్కిరిబిక్కిరిచేసింది. దీంతో దాన్ని బంద్ చేయించాడు..నిజాం దౌర్జన్యాన్ని ఎదురించడానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదనుకున్నాడు షోయబుల్లాఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. అందులో షోయబుల్లా పెన్ను గన్నయింది. బుల్లెట్లలా అక్షరాలు నిజాం గుండెల్లోకి దూసుకెళ్లాయి. ఆయన రాతలు రజాకార్లకు వాతలు పెట్టాయి. వెన్నులో వణుకుపుట్టడంతో కాసీం రజ్వీ నుంచి బెదిరింపు లేఖ వచ్చింది. అయినా షోయబుల్లాఖాన్ అక్షరాలు తడబడలేదు.మరిన్ని అన్యాయాలను ఎండగట్టాడు. ఎర్రకోటపై నిజాం జెండా ఎగరవేస్తానన్న రజ్వీ ప్రకటనతో షోయబుల్లాఖాన్ రక్తం కుతకుతలాడింది. రజ్వీ దురహంకారాన్ని ఇమ్రోజ్ లో తీవ్రంగా వ్యతిరేకించాడు. నిజాంను వ్యతిరేకిస్తూ వార్తలు రాస్తే చేతులు నరికేస్తామని, పత్రికను సర్వనాశనం చేస్తామని రజ్వీ బహిరంగంగానే బెదిరించాడు..అయినా షోయబుల్లా ఖాన్ తగ్గలేదు. సత్యాన్వేషణలో ప్రాణాలు పోవడం గర్వించాలన్న విషయమన్నాడు.1948 అగష్టు 22.. కాచిగూడలోని ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధరాత్రి ఇంటికి బయలుదేరాడు షోయబుల్లా. బావమరిది ఇస్మాయిల్ ఖాన్ కూడా ఉన్నాడు పక్కనే. ఇంతలో.. ఎక్కడి నుంచి వచ్చారో తెలియదు..ఒక్కసారిగా పదిమంది దుండగులు షోయబుల్లాఖాన్ పై విరుచుకుపడ్డారు. తన రాతలతో రజ్వీ గుండెకు చెమటలు పట్టించిన ఆ ధీరుని చేతులను నరికేశారు. భయమంటే తెలియని ఆ గుండెపైకి బుల్లెట్ల వర్షం కురిపించారు. అడ్డుకోబోయిన ఇస్మాయిల్ నూ వదల్లేదు. అయితే తుపాకీ చప్పుళ్లు విని స్థానికులు బయటకురావడంతో దుండగులు పారిపోయారు. నెత్తిటి మడుగులో ఉన్న షోయబుల్లాను ఉస్మానియాకు తరలించారు. రెండు గంటల తరువాత స్పృహలోకి వచ్చిన షోయబుల్లా.. ఇమ్రోజనం కొనసాగించమన్నాడు. ధర్మానిదే గెలుపని కన్నుమూశాడు..హైదరాబాద్.. భారత్ లో విలీనం కావాలన్నది షోయబుల్లాఖాన్ కల. దాని కోసం నడిరోడ్డు మీదనే ప్రాణాలను బలిపెట్టాడు. కానీ అలాంటి త్యాగమూర్తికి తగినంత గౌరవం దక్కలేదు. తెలంగాణ నిప్పురవ్వ కు ట్యాంక్ బండ్ పై గజం జాగా దక్కలేదు. తర్వాతి తరాలు తెలుసుకోవడానికి షోయబుల్లాఖాన్ చరిత్ర పాఠ్యాంశాల్లో లేదు. పోరుగడ్డ విముక్తి కోసం ఆఖరిశ్వాస వరకు పోరాడిన షోయబుల్లాఖాన్ చరిత్ర చీకట్లో కలిసింది..దేహంతో మొదలయ్యే జీవన ప్రస్థానం దేహంతోనే అంతమవుతుంది. కాని ఓ వీరుని రక్తపు చుక్క వేల వీరులకు జన్మనిస్తుంది. ప్రాణం తీయవచ్చు. కాని ఆశయాన్ని చంపలేరు. అందుకే అక్షరమే ఆయుధంగా నిరంకుశత్వంపై పోరాడిన కలం వీరుడు షోయబుల్లాఖాన్ వారసత్వాన్ని తెలంగాణ జర్నలిస్టులు కొనసాగిస్తున్నారు.

# ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్



హైదరాబాద్, అక్టోబరు 16 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసారి కాస్త ముందుగానే ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే ఏపీలో ఇంటర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభంకానున్నట్లు ప్రకటన వెలువడింది. ఇందుక సంబంధించిన టైం టేబుల్ కూడా అక్కడి ఇంటర్ బోర్డు తాజాగా విడుదల చేసింది. ఇక ఇదే పంథాలో తెలంగాణ ఇంటరో బోర్డు కూడా అడుగులు వేస్తుంది. తెలంగాణలో కూడా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు నుంచే ప్రారంభించనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం నివేదికను పంపింది.ప్రభుత్వం ఆమోదం తెలియజేస్తే 2026 ఫిబ్రవరి 23 లేదా 25 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. ఈ మేరకు రెండు రకాల టైం టేబుళ్లను సర్కారుకు పంపారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగుతున్నందున ఆయన ఆమోదం తర్వాతనే ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించనున్నారు. మరోవైపు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై.. మార్చి 24వ తేదీతో ముగియనున్నాయి. సరిగ్గా ఇదే తేదీల్లో తెలంగాణలోనూ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. లేదంటే ఒక రోజు అటుఇటుగా మొదలవుతాయి. అయితే ఏపీ కంటే ముందుగానే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు తెలంగాణలో పూర్తయ్యే అవకాశం ఉంది.గతంలో అంటే కరోనాకు ముందు ఫిబ్రవరి నెలాఖరులోనే పరీక్షలు మొదలయ్యేవి. కరోనా మహమ్మారి ప్రభావంతో ఇది కాస్తా మార్చికి మారింది. అప్పటి నుంచి మార్చిలోనే ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. అయితే ఫిబ్రవరిలోనే ఇంటర్ పరీక్షలు జరిగితే జేఈఈ మెయిన్, ఈఏపీసెట్, నీట్‌కు సన్నద్ధమయ్యే వారికి కాస్త వెసులుబాటు లభిస్తుంది. గత ఏడాది మార్చి 5న ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. మరోవైపు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమయ్యాయి. దాంతో ఇంటర్ పరీక్షలు రాసిన వారికి కేవలం 12 రోజులు మాత్రమే సన్నద్ధతకు లభించాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలకు దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే పరీక్షలు మొదలైతే విద్యార్థులకు ఇతర నీట్, జేఈఈ వంటి పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది.ఇదిలా ఉంటే మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు పెంచాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపింది. ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ.520, ప్రాక్టికల్స్ ఉండే పరీక్షలకు ఎంపీసీ, బైపీసీ, జువాలజీ గ్రూపులతోపాటు ఒకేషనల్ కోర్సులకు మొత్తం రూ.750 వరకు పరీక్ష ఫీజు కింద చెల్లిస్తున్నారు. ఇంటర్ బోర్డు ప్రతిపాదనలను రేవంత్ సర్కార్ ఆమోదిస్తే ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ.600, ప్రాక్టికల్స్ ఉన్న పరీక్షలకు రూ.875 వరకు ఫీజు పెరిగే అవకాశం ఉంది.

# అటు అక్క, ఇటు తమ్ముడు..

## ఓటర్లు ఆ గట్టునుంటారా? ఈ గట్టునుంటారా?

హైదరాబాద్, అక్టోబరు 16అప్పుడు జూబ్లీహిల్స్ బస్తీలు ఖైరతాబాద్ సెగ్మెంట్లోనే ఉండేవి. ఆ ఏరియాల్లో పీజేఆర్‌కు మంచి పట్టు ఉండేది. ఇప్పటికీ జూబ్లీహిల్స్‌లో పీజేఆర్‌కు పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తుండగా.. వారిద్దరికి మద్దతుగా ఆ అక్కా తమ్ముడు అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. వాళ్లే ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, దివంగత నేత పీ జనార్ధన్‌రెడ్డి కూతురు విజయారెడ్డి, తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి.ప్రస్తుతం విజయారెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో ఉండగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో విష్ణువర్ధన్ రెడ్డి కొనసాగుతున్నారు. దీంతో ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అక్క కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమిస్తుండగా.. తమ్ముడేమో కాంగ్రెస్జెండాను ఎగరనీయనంటూ ప్రతిన పూనుతున్నారు. ఇలా వీళ్లిద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. అటు విజయారెడ్డి, ఇటు విష్ణువర్ధన్రెడ్డి ఇద్దరు పీజేఆర్ వారసులు. గతంలో ఇద్దరు కాంగ్రెస్‌లో పనిచేశారు. జూబ్లీహిల్స్ నుంచి విష్ణువర్ధన్‌రెడ్డి, ఖైరతాబాద్‌లో విజయారెడ్డి పాలిటిక్స్ చేసుకుంటూ వచ్చారు. ఆ తర్వాత విజయారెడ్డి బీఆర్ఎస్‌లో చేరి కార్పొరేటర్‌గా కూడా ఎన్నికయ్యారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల ముందు విజయారెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లగా..విష్ణువర్ధన్‌రెడ్డి కారెక్కేశారు. అయితే పీజేఆర్ గతంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా పనిచేశారు.అప్పుడు జూబ్లీహిల్స్ బస్తీలు ఖైరతాబాద్ సెగ్మెంట్లోనే ఉండేవి. ఆ ఏరియాల్లో పీజేఆర్‌కు మంచి పట్టు ఉండేది. ఇప్పటికీ జూబ్లీహిల్స్‌లో పీజేఆర్‌కు పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. ఈ ఈక్వేషన్‌లో అటు కాంగ్రెస్ విజయారెడ్డి ద్వారా..ఇటు బీఆర్ఎస్ విష్ణువర్ధన్‌రెడ్డితో పీజేఆర్ అభిమానులను, బస్తీ వాసులకు ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి.ఇదే సమయంలో పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు బాధ్యతను భుజాన వేసుకున్నారు. మాగంటి గోపీనాథ్ మరణంతో వచ్చిన ఈ ఉప ఎన్నికను పర్సనల్‌గా తీసుకున్న విష్ణువర్ధన్రెడ్డి..పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించుకునేందుకు శాయశక్తులా పనిచేస్తున్నారు. ఆమె వెంటే ఉంటూ సొంత సోదరిలా ఆమె గెలుపే తన గెలుపుగా భావిస్తూ జూబ్లీహిల్స్ గల్లీ గల్లీ తిరుగుతున్నారు.తాను బతికి ఉన్నంతవరకు ఇక్కడ కాంగ్రెస్ జెండాను ఎగురనివ్వనంటూ భీషణ శపథం కూడా చేశారు విష్ణు. జూబ్లీహిల్స్‌లో కచ్చితంగా గులాబీ జెండా ఎగురుతుందని, ఆ బాధ్యత తానే తీసుకుంటున్నానని విష్ణువర్ధన్ రెడ్డి గంటాపథంగా చెబుతున్నారు. ఇలా జూబ్లీహిల్స్‌లో అటు అక్కా, ఇటు తమ్ముడు.. ఒకరు కాంగ్రెస్ కోసం, మరొకరు బీఆర్ఎస్ కోసం తీవ్రంగా శ్రమించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఎందుకంటే వీళ్ళిద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అభ్యర్థులు కాదు.కానీ ఒకరు మాజీ ఎమ్మెల్యే అయితే, మరొకరు జీహెచ్ఎంసీ కార్పొరేటర్. విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యేగా రెండు సార్లు మాగంటి గోపీనాథ్‌పై పోటీ చేసి ఓడిపోయారు. కానీ ఇప్పుడు అదే మాగంటి కుటుంబం కోసం ఆయన సతీమణి సునీత తరపున బీఆర్ఎస్‌ను గెలిపించుకునేందుకు పనిచేస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. జూబ్లిహిల్స్ నుంచి మళ్ళీ తాను ఎమ్మెల్యే కావాలని బలంగా కోరుకోవాల్సిన విష్ణువర్ధన్ రెడ్డి..ఇప్పుడు మాగంటి సునీత కోసం పనిచేయాల్సి రావడం ఆసక్తికరంగా మారింది.ఇక ప్రస్తుతం కార్పొరేటర్‌గా ఉన్న విజయారెడ్డి కూడా ఎప్పటినుంచో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అనుకుంటున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్న విజయారెడ్డికి అవకాశం మాత్రం రావడం లేదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సీరియస్‌గా పనిచేస్తూ..అధిష్టానం దృష్టిలో పడేందుకు..పార్టీ రాష్ట్ర పెద్దలను మన్ననలను పొందేందుకు విజయారెడ్డి ప్రయత్నం చేస్తున్నారట.జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే వచ్చే ఎన్నికల్లోనైనా తనకు ఖైరతాబాద్ టికెట్ దక్కడానికి ప్లస్ పాయింట్‌గా మారుతుందని లెక్కలు వేసుకుంటున్నారట విజయా రెడ్డి. ఫ్యూచర్ పొలిటికల్ ప్లాన్‌లో భాగంగా అక్కా కాంగ్రెస్ గెలుపుకోసం..తమ్ముడు బీఆర్ఎస్ విజయం కోసం శ్రమిస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# సచివాలయంలో నీటి కొరత

హైదరాబాద్, అక్టోబరు 16 తెలంగాణ సచివాలయంలోనే మంచి నీటి కొరత ఏర్పడింది. తాగునీటి సరఫరా చేయాల్సిన కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. దీంతో ఎండాకాలం రాకముందే కొన్ని డిపార్ట్ మెంట్స్ లో తాగునీటి సమస్య ఏర్పడింది. ఆయా విభాగాల్లో ఉద్యోగులు సొంతంగా వాటర్ బాటిల్స్ క్యారీ చేస్తున్నారు. భోజన సమయం, టీ టైమ్ లో కూడా మంచి నీళ్లు లేకపోవడంతో కొంతమంది ఉద్యోగులు క్యాంటీన్ లో వాటర్ బాటిల్స్ కొంటున్నారు. సచివాలయంలో వాటర్ సరఫరా చేసే కాంట్రాక్టర్లకు తాగునీటి బిల్లులను సైతం



చెల్లించలేని స్థితికి ప్రభుత్వం దిగజారింది అనే విమర్శలు వస్తున్నాయి. నెల నెల బిల్లులు చెల్లించకపోవడంతో సదరు కాంట్రాక్టర్ మూడు రోజులుగా నీటి సరఫరాను నిలిపివేశారు. వివిధ శాఖలకు సంబంధించి దాదాపు 20 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. బిల్లుల కోసం కాంట్రాక్టర్ ఎన్నిసార్లు సంబంధిత శాఖ అధికారులను సంప్రదించినా ప్రయోజనం లేకపోవడంతో చివరికి నీటి సరఫరా నిలిపివేశారు.తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నన సిబ్బంది చివరకు ఇంటి నుంచి బాటిల్ తెచ్చుకుంటున్నారు. ఆయా శాఖల నుంచి డబ్బులు రావడం లేదని, వ్యక్తిగతంగా కొనుగోలు చేసుకోవాలని చెప్పినట్లు తెలుస్తోంది. ప్రతి నెల 300 ఇస్తే తాగునీరు సరఫరా చేస్తామని చెప్పడంతో ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయంలో తాగునీటి కష్టాలు ఎండా కాలం కాకముందే ఇలా ఉండటంతో వేసవి కాలంలో ఎలాంటి పరిస్థితి ఉంటుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

# చిచ్చు పెడుతున్నాడని.. పొగ బెట్టారు

వరంగల్ అక్టోబరు 16, తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరినట్లు కనిపిస్తోంది. నిన్న మేడారం అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్వహించిన సమీక్ష సమావేశానికి సురేఖ హాజరు కాలేదు. అంతకుముందు అభివృద్ధి పనులకు సంబంధించి తను చెప్పిన వారికి కేటాయింపు జరగడంలేదని సురేఖ అంతర్గతంగా వ్యాఖ్యానించినట్టు మీడియాలో వార్తలు ప్రసారమయ్యాయి. దీనికి తోడు కొండా దంపతులు ఈ వ్యవహారంపై అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగ ప్రవేశం చేశారని.. కొండా దంపతులతో సీరియస్ గా మాట్లాడారని ప్రచారం కూడా జరిగింది. గులాబీ పార్టీకి చెందిన మీడియా ఈ వార్తలకు విరితమైన ప్రయారిటీ ఇచ్చింది. ఇవన్నీ నిజం కాదని.. ఊహాగానాలు మాత్రమేనని కొండా క్యాంప్ పేర్కొంది.ఇదంతా జరుగుతుండగానే కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. సురేఖ ప్రైవేట్ ఓ ఎస్ డి సుమంత్ ను ఆ పదవి నుంచి తొలగించింది. సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ, అటవీ శాఖలో డిప్యూటేషన్లు, బదిలీలు మొత్తం సుమంత్ చెప్పినట్టే జరుగుతున్నాయని తెలుస్తోంది. దీనికి సంబంధించి కూడా కొన్ని ఆరోపణలు వినిపించాయి. సుమంత్ ఏకంగా ఐఏఎస్ స్థాయి వ్యక్తులకు ఆర్డర్లు వేసేంతగా ఎదిగారని ఆరోపణలు వినిపించాయి. పాలనాపరమైన వ్యవహారాలలో సుమంత్ కలగచేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇంటలిజెన్స్ ద్వారా నివేదిక తెప్పించుకొని సుమంత్ ను పక్కన పెట్టారు.సుమంత్ ను పీసీబీ టెర్మినేట్ చేసేది. దేవాదాయ, అటవీ శాఖలలో తన స్థానాన్ని ఆయన దుర్వినియోగం చేసినట్టు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా మేడారం అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న పనుల విషయంలో సురేఖ, శ్రీనివాస రెడ్డికి మధ్య విభేదాలు ఏర్పడేందుకు కారణం అతడేనని తేలింది. సరిగ్గా 2023లో డిసెంబర్ నెలలో సుమంత్ ఓ ఎస్ డి గా నియమితులయ్యారు. ఆయన కాంట్రాక్ట్ ను 2025 వరకు పొడగించారు.

# కేసీఆర్ ఫోటో లేకుండా కవిత యాత్ర

హైదరాబాద్, అక్టోబరు 16, భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేత కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. నేరుగా ప్రజల వద్దే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. త్వరలోనే ఆమె జాగృతి జనం బాట పేరుతో రాజకీయ యాత్ర మొదలు పెట్టబోతున్నారు. ఈ నేపథ్యంలోనే తన రాజకీయ ప్రయాణాన్ని.. తన లక్ష్యాలను కవిత మరోసారి వివరించారు. ఈసారి కూడా తనదైన శైలిలో ఆరోపణలు, విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అగ్ర నాయకులు కేటీఆర్, హరీష్ రావు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం చేస్తున్నారు. మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గులాబీ పార్టీ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తుండగా.. కవిత కూడా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి ప్రజల వద్దే తేల్చుకోవడానికి సిద్ధమయ్యారు.జాగృతి జనం బాటకు సంబంధించి కవిత సంచలన విషయాలను వెల్లడించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకోవడానికి తాను ఈ యాత్ర చేపడుతున్నట్టు కవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది కుంటుపడిపోయిందని.. ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారని.. ప్రభుత్వ పెద్దలు మాత్రం రైజింగ్ తెలంగాణ అంటూ నినాదాలు చేస్తున్నారని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ ఏ విధంగా నష్టపోతుందో చెప్పడానికి తాను ఈ యాత్ర చేస్తున్నట్టు కవిత పేర్కొన్నారు. రాజకీయంగా కూడా తన స్థానాన్ని తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిరం చేసుకోవడానికి అడుగులు వేస్తున్నట్టు కవిత వెల్లడించారు. యాత్రకు సంబంధించి విధివిధానాలు మరికొద్ది రోజుల్లో వెల్లడిస్తానని కవిత పేర్కొన్నారు.యాత్ర చేస్తున్న నేపథ్యంలో కవిత కెసిఆర్ ఫోటోలు లేకుండానే ప్రజల ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని కొంతమంది విలేకరులు కవిత ఎదుట ప్రస్తావించారు. దానికి ఆమె తనదైన శైలిలో సమాధానం చెప్పింది." కెసిఆర్ లాంటి వ్యక్తి కడుపున పుట్టడం జన్మజన్మల అదృష్టం. ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప అటువంటి భాగ్యం కలగదు. నాకు అది దక్కింది. కాకపోతే ఇప్పుడు రాజకీయంగా దారులు వేరయ్యాయి. అలాంటప్పుడు కేసీఆర్ పేరు చెప్పడం అనేది నైతికంగా సరైనది కాదు. చెట్టు పేరు చెప్పుకొని పండ్లు అమ్ముకునే దుస్థితి నాకు లేదు. నేను వేరే దారి చూసుకుంటున్న. గతంలో జాగృతి సంస్థను ఏర్పాటు చేసినప్పుడు నేను కేసీఆర్ ఫోటో పెట్టలేదు. జయశంకర్ సార్ ఫోటో మాత్రమే వాడుకున్నాం. రాజకీయంగా ఆలోచనలు వేరే విధంగా ఉన్నప్పుడు కెసిఆర్ ను స్మరించడం సరైన విధానం కాదని" కవిత క్లారిటీ ఇచ్చారు.ఇటీవల కవిత జాగృతి ఆధ్వర్యంలో లీడర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత జాగృతి సంస్థను బలోపేతం చేయడానికి కృషి చేశారు. జిల్లాలలో పలు కమిటీలను ఏర్పాటు చేశారు. వారి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఇప్పుడిక జిల్లాల బాటను మొదలుపెట్టారు కవిత. ఈ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తనకంటూ బలమైన రాజకీయ పునాదులు వేసుకునేందుకు ఆమె అడుగులు వేస్తున్నారు.

## ప్రజాపాలనలో జిల్లా అధ్యక్ష పదవిపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ

హుజురాబాద్, సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు.గురువారం హుజూరాబాద్ పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతాని కంటే బిన్నంగా ఈ సారి జిల్లా అధ్యక్షుల ఎంపికను వార్డు,గ్రామం,మండల,నియోజక వర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుందని,దేశంలోనీ ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోని తెలంగాణకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని అన్నారు.

# పరకామణి పాపం ఎవరిది...

తిరుమల, అక్టోబరు 16 దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరికామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది. ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది. దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్ని పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ పుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు. లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. శ్రీవారి హుండీని దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ పుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని..భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది.

అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు. రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణి చోరీ జరిగిందని..రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి టీటీడీకి రూ.14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచి ఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు. పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో..ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.

# పవన్...స్వపక్షంలో విపక్షం



కాకినాడ, అక్టోబరు 16 పవన్ కల్యాణ్.. హీరోగా..ఓ పొలిటీషియన్‌గా ఈ పేరే ఓ బ్రాండ్. పార్టీ పెట్టి పదేళ్లు పోరాడిన పవన్..అప్పట్లో వైసీపీ ప్రభుత్వ తీరుపై ఓ రేంజ్‌లో మండిపడేవారు. ఎప్పటికప్పుడు సమస్యలను ఎక్స్‌పోజ్ చేస్తూ..ప్రశ్నించే గళంగా ప్రజల మన్ననలను పొందారు పవర్ స్టార్. ఇప్పుడాయన ప్యూర్ పొలిటిషయన్. అయినా సరే తానేం మారలేదంటున్నారు పవన్. ఎప్పుడూ ప్రజల పక్షామే..జనం సమస్యే తన ఎజెండా అన్నట్లుగా కూటమి ప్రభుత్వంలో అపోజిషన్ పాత్ర పోషిస్తున్నారుఏ చిన్న అంశమైన విపక్ష వైసీపీ కంటే పవన్ స్పందిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి హోదాలో ఎక్కడికి వెళ్లినా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పవన్..వాటి పరిష్కారంపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెడుతున్నారు. లేటెస్ట్‌గా కాకినాడ జిల్లాలో సముద్ర కాలుష్యంపై క్షేత్రస్థాయి పర్యటన చేసిన పవన్..పీసీబీ అధికారులతో సమీక్షించి కాలుష్యం నివారణకు పకడ్బందీ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు టైమ్ బాండ్ ఫిక్స్ చేసుకున్నారు. సమస్యలను పరిష్కరించలేని నాడు రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారి తీశారు. ఇక మంత్రివర్గ సమావేశంలో లులు గ్రూప్ విషయంలో ఏకంగా ప్రశ్నల వర్షమే కురిపించారు పవన్. లులు గ్రూప్ పెట్టే కండిషన్లతో ఏపీకి వచ్చే పెట్టుబడులు ఎన్ని.? ఇచ్చే ఉపాధి ఎంత అనే అంశాలపై ఆయన అధికారులను ప్రశ్నిలు వేస్తూ ఉక్కిరి బిక్కిరి చేసేశారట. ఎంతో విలువైన భూముల ఇస్తే ఆ పరిశ్రమలు ద్వారా స్థానికులకు వచ్చే లబ్ది ఎంత అనేదానిపై పవన్ వాయిస్ రేజ్ చేశారట. ఇక ఉచిత పథకాలు ఎవరికి.? ఎందుకు? అనే కోణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఏపీలో యువత ఉచితాలు, సంక్షేమ పథకాలు అడగడం లేదు..25 సంవత్సరాల భవితను కోరుకుంటున్నారని పవన్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అయితే రాష్ట్ర సర్కారులో కీలక భాగస్వామిగా ఉన్న పవన్..ఉచిత పథకాలు ఎవరూ కోరుకోవడం లేదని చెప్పడం విమర్శలకు దారితీసింది. అయితే తన అభిప్రాయాన్ని ఓపెన్‌గా చెప్పేయడం పవన్ నైజం. అధికారంలోకి వచ్చిన కొత్తలో కాకినాడ రేషన్ బియ్యం ఇష్యూలో సీజ్ ది షిప్ అని అందరి దృష్టిని ఆకర్షించారు. పవన్ వ్యాఖ్యలు కూటమిలో అసంతృప్తి రాగం అన్నట్లుగానే బయటికి కనిపిస్తున్నాయి. కానీ పవన్ కల్యాణ్ రూటెప్పుడు సెపరేటు. ఆయనకు వామపక్ష భావజాలం అంటే ఇష్టం. చేగువేరా సిద్ధాంతాలను తన ప్రసంగాల్లో ప్రస్తావిస్తూ..నిత్యం ప్రశ్నించే గళంగా ఉండేందుకు ఇష్టం పడతారు. ఇప్పుడు అధికారంలో ఉన్నా..కొన్ని విషయాల్లో ప్రజా కోణంలో..ఓపెన్‌గానే తన అభిప్రాయాన్ని చెప్పేస్తున్నారు. సేనాని కామెంట్స్‌ను వైసీపీ అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోంది. అధికారంలో ఉండి..పైగా కూటమిలో భాగస్వామిగా కొనసాగుతూ..పవన్ ఫ్యూచర్ బేస్డ్‌గానే వాయిస్ రేజ్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రేపటి రోజున ఏదైనా ఇష్యూపై చర్చ జరిగినప్పుడు తాను అప్పుడే వ్యతిరేకించానని చెప్పుకునేందుకు..పైగా ప్రభుత్వంలో ఉన్నా తాను మౌనంగా లేనని చెప్పేందుకే ఎప్పటికప్పడు తన ఒపీనియన్ వ్యక్తం చేస్తున్నారట. ప్రభుత్వాన్ని మేలుకొలిపేలా..పవన్ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారనే చర్చకు జరుగుతోంది. ప్రభుత్వం తరపున బాధ్యతాయుతమైన నాయకుడిగా.. డిప్యూటీ సీఎం హోదాలోనే రెస్పాండ్ అవుతున్నారే తప్ప..కూటమిలో అసంతృప్తి అనో..మరో రకంగానే డైవర్ట్ చేయాల్సిన అవసరం లేదంటున్నాయి జనసేన వర్గాలు. ఏదేమైనా పవన్ ప్రశ్నించే గళంగానే ఉంటుండటం ఆసక్తిరేపుతోంది.

# రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా రుషికొండ భవనాలు

విశాఖపట్టణం, అక్టోబరు 16 ఎన్నికలకు ముందు అదే రచ్చ. ఎన్నికలు అయిపోయి..15 నెలలు అవుతున్నా..ఆ భవనాల చుట్టే ఏపీ పాలిటిక్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆ కట్టడాలు వైసీపీకి చేయాల్సినంత డ్యామేజ్ చేశాయి. కూటమికి కావాల్సిన ప్లస్ పాయింట్‌గా మారాయి. అయినా ఇప్పటివరకు రుషికొండ భవనాలు రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా ఉండిపోతున్నాయి. ప్రతీ నెల రోజులకోసారి ఏదో విధంగా సాగరతీరంలో వైసీపీ హయాంలో కొండను తవ్వేసి కట్టిన కట్టడాల మీదే డిస్కషన్ నడుస్తోంది. ఇప్పుడు మరోసారిలైమ్‌లైట్‌లోకి వచ్చేసింది రుషికొండ ఇష్యూ. విశాఖ సాగర తీరాన వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాల రచ్చ క్లైమాక్స్‌కు చేరేలా కనిపిస్తోంది. సర్కార్ క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చలు స్టార్ట్ చేయడంతో..రుషికొండ నిర్మాణాలను దేనికి యూజ్ చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది?ప్రభుత్వమే వాడుకుంటుందా? రిసార్టులు, హోటల్స్ కోసం రెంట్‌కు ఇస్తారా? సబ్ కమిటీ సూచనలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఇదంతా ఇలా ఉండగానే రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మార్చాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు వంటి వాళ్లు ప్రతిపాదించడం హాట్ టాపిక్ అవుతోంది. మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి.. రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై చర్చించింది. ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ కట్టడాలతో నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటనెన్స్ ఖర్చులు భరించాల్సి వస్తోందని చెబుతోంది ప్రభుత్వం. గతంలో రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు మంత్రులు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని, ప్రజల అభిప్రాయం ప్రకారం డెసిషన్ తీసుకోవాలి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. హోటల్స్ నిర్వహణ, మానసిక వికలాంగుల చికిత్సాలయ ఏర్పాటు చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందట. అయితే ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై

ఓ నిర్ణయానికి రావాలని భావిస్తున్నారట. రుషికొండ భవనాలను విషయంలో కూటమి టార్గెట్‌గా వైసీపీ. జగన్ ఫ్యామిలీ సాగర తీరంలో సేద తీరేందుకు..అద్భుతమైన ప్యాలెస్ కట్టారని ముందు నుంచి ఆరోపిస్తూ వస్తోంది కూటమి. అందులో బాత్ టబ్‌లు, లైటింగ్ అరేంజ్‌మెంట్స్..సీ వ్యూ..అంతా జగన్ ఇష్ట ప్రకారం..అతని కుటుంబ సౌఖ్యం కోసం నిర్మించారని విమర్శిస్తున్నారు. ఈ అలిగేషన్స్‌ను తిప్పికొట్టడంతో వైసీపీ ఇప్పటికీ ఫెయిల్ అవుతూ వస్తూనే ఉంది. ఈ క్రమంలో అదే రుషికొండ భవనాలను అస్త్రంగా చేసుకుని జగన్‌ను, వైసీపీని సందర్భం దొరికినప్పుడల్లా ర్యాగింగ్ చేస్తున్నాయి కూటమి పార్టీలు. పైగా మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న ప్రతిపాదనను తెరమీదకు తెచ్చి ఇండైరెక్టుగా జగన్‌ను టార్గెట్ చేస్తోంది. వైసీపీ హయాంలో తుగ్లక్ పాలన జరిగిందని..టీడీపీ, బీజేపీ, జనసేన మొదటి నుంచి విమర్శిస్తూ వస్తున్నాయ్. కానీ ఇది రాజకీయ విమర్శగానే భావించారు జనం. కానీ ఇప్పుడు రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న టాక్‌తో..మళ్లీ జగన్‌ను ర్యాగింగ్ చేస్తోంది కూటమి. రుషికొండ భవనాలపై ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతుందో..వైసీపీ రియాక్షన్ ఏంటో చూడాలి మరి.

# దేవినాని అవినాష్ కు కలిసి రాని కాలమేనా

విజయవాడ, అక్టోబరు 16 వైసీపీకి చెందిన యువనేత దేవినేని అవినాష్ ఈసారి నియోజకవర్గం మార్చబోతున్నారు. దేవినేని నెహ్రూ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దేవినేని అవినాష్ ఇప్పటి వరకూ చట్టసభల్లో అడుగు పెట్టలేదు. ఒకప్పుడు విజయవాడ రాజకీయాలను ఒక ఊపు ఊపిన దేవినేని కుటుంబం ఇప్పుడు గెలుపు కోసం పరితపించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేవినేని నెహ్రూ విషయంలో అలా జరగలేదు. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పదవులు అనుభవించారు. దమ్మున్న నేతగా జనంలో ముద్ర పడ్డారు. కానీ ఆయన తనయుడు దేవినేని అవినాష్ కు మాత్రం రాజకీయాలు కలిసి రావడం లేదనే అనిపిస్తుంది. ఆయన గత కొన్ని ఎన్నికల నుంచి పోటీ చేయడం ఓటమి పాలు కావడం సాధారణంగా మారింది. దేవినేని నెహ్రూ జీవించి ఉన్న సమయంలోనే 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2016 లో తన తండ్రి నెహ్రూతో కలసి దేవినేని అవినాష్ టీడీపీలో చేరారు. నాడు టిక్కెట్ దక్కకపోయినా రాష్ట్ర టీడీపీ యువత అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు నియమించారు. 2019 ఎన్నికల్లో గుడివాడ టిక్కెట్ దక్కింది. టీడీపీ నుంచి పోటీ చేసిన దేవినేని అవినాష్ నాటి ఎన్నికల్లో కొడాలి నాని చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత ఆయన అదే ఏడాది వైసీపీలో చేరారు. దేవినేని అవినాష్ ను విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇన్ ఛార్జిగా వైసీపీ అధినేత జగన్ నియమించారు. ఆ రకంగా టిక్కెట్ దక్కుతుందని ఆయన భావించారు. పెనమలూరు నుంచి... 2024 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా దేవినేని అవినాష్ పేరును ప్రకటించారు. కానీ ఆ ఎన్నికల్లో దేవినేని అవినాష్ తో పాటు వైసీపీ కూడా అధికారం కోల్పోయింది. దీంతో పాటు అనేక కేసులు దేవినేని అవినాష్ పై నమోదయ్యాయి. అదే సమయంలో తూర్పు నియోజకవర్గం కంటే తనకు పెనమలూరు నియోజకవర్గం బెటర్ అని పార్టీ అధినేత జగన్ కు చెప్పినట్లు తెలిసింది. పెనమలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తన తండ్రి దేవినేని నెహ్రూ గతంలో కంకిపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో అక్కడ తనకు బలమైన ఓటు బ్యాంకు ఉందనినమ్ముతున్నారు. మరి జగన్ పెనమలూరు విషయంలో దేవినేని అవినాష్ కోరికను తీరుస్తారా? లేదా? అన్నది చూడాలి.



# వైసీపీకి ఏమైంది...



విజయవాడ, అక్టోబరు 16, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసలు ఏం జరుగుతోంది? ఆ పార్టీ గత వైభవం దిశగా అడుగులు వేసే పరిస్థితి ఉందా? 2029 ఎన్నికల్లో సత్తా చాటే పరిస్థితి ఉందా? అసలు ఆ పార్టీలో ఏం జరుగుతోంది? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్షానికి పరిమితం అయింది. కానీ అనతి కాలంలోనే అధికార టిడిపికి చుక్కలు చూపించింది. కానీ ఇప్పుడు ఎందుకు ఆ పరిస్థితి లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమైందా? లేకుంటే టీడీపీ కూటమి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకుందా? దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. అయితే అప్పటికి ఇప్పటికీ కేంద్రం వైఖరి మారింది. అదే తెలుగుదేశం కూటమికి ప్లస్సు అయ్యింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్ గా పరిణమించింది. 2014లో ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉంది తెలుగుదేశం పార్టీ. అంతకుముందు బిజెపి వాజ్పేయి నేతృత్వంలో ఉండేది. ఆ తరువాత స్థానం లాల్ కృష్ణ అద్వానీ అలియాస్ ఎల్కే అద్వానీ ఉండేది. అప్పటికే చంద్రబాబు చతురత పనిచేసేది. మిగతా నేతలతో పోల్చుకుంటే చంద్రబాబు సీనియర్ కూడా. వయసు రీత్యా అటల్ బిహారీ వాజ్పేయి సీనియర్ కానీ.. క్షేత్రస్థాయిలోకి వచ్చేసరికి చంద్రబాబు అప్పటికే తనకు తాను నిరూపించుకున్నారు. ముఖ్యంగా నందమూరి తారక రామారావును అధికారానికి దూరం చేసి తాను సొంతం చేసుకున్నారు. అంతటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం 1999 ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో గెలిచారు. అందుకే చంద్రబాబుకు వాజ్పేయి తో పాటు ఎల్కే అద్వానీ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. కానీ 2014లో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మరోసారి ఎన్డీఏకు దగ్గరయింది కానీ.. మునుపటి బిజెపి పెద్దల మాదిరిగా చంద్రబాబును నమ్మే స్థితి లేదు. దాని పర్యవసానం అనుభవించారు చంద్రబాబు. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకుని 2024 ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డి బిజెపిని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు చంద్రబాబు. అలా మూడు పార్టీల కలయికతో అద్భుత విజయం సొంతం చేసుకున్నారు. అయితే గత పరిస్థితుల దృష్ట్యా పవన్ కళ్యాణ్ బలమైన మద్దతుదారుడుగా మార్చుకున్నారు చంద్రబాబు. తద్వారా భారతీయ జనతా పార్టీని సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఎందుకంటే ఒక జాతీయ పార్టీగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీకి ప్రజా వ్యతిరేకత అనేది సర్వసాధారణం. అదే సమయంలో మిత్రుల ద్వారా బలపడాలన్నది బిజెపి వ్యూహం. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో పరిమితంగా ఉంది మిత్రపక్షాల పాత్ర. అదే సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా పక్షం పెద్ద ప్రాంతీయ పార్టీలతో బలంగా ఉంది. అదే ఎన్డీఏ విషయంలో బిజెపి తర్వాత పెద్ద పార్టీగా టిడిపి ఉంది. అటు తరువాత నితీష్ నేతృత్వంలోని జెడియు, అకాలి దళ్, ఆపై దేవే గౌడ జెడిఎస్ ఉంది. అయితే ఉన్నంతలో తెలుగుదేశం పార్టీ సీనియర్. ఆపై చంద్రబాబు జాతీయస్థాయిలో మంచి నాయకుడు. అందుకే ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకి భారతీయ జనతా పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. అయితే బిజెపికి సిద్ధాంతపరంగా వ్యతిరేక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్. ఆ పార్టీ పరోక్ష మద్దతు కే తప్ప.. ప్రత్యక్షంగా ఇచ్చే మద్దతుకు ప్రజలు హర్షించరు. ఆ విషయం బిజెపికి తెలుసు. అందుకే ఆ పార్టీని దూరంగా పెడుతోంది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి. కానీ జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత అవసరాల దృష్ట్యా భారతీయ జనతా పార్టీతో మమేకం అయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అది పొలిటికల్ గా చాలా డ్యామేజ్ చేస్తోంది.

# పరకాల లక్ష్యం ఏమిటీ

విజయవాడ, అక్టోబరు 16 ఒకప్పుడు చంద్రబాబుకు అత్యంత నమ్మకమైన మిత్రుడిగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగిస్తున్నాయి. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పరకాల ప్రభాకర్ చంద్రబాబు ప్రభుత్వంలో కీలకంగానే ఉన్నారు. సలహాదారుగా పనిచేశారు. తర్వాత ఆయన ఇక రాజకీయాలకు దూరమయ్యారు. కేవలం అప్పుడప్పుడు విశ్లేషణలు మాత్రమే చేస్తున్నారు. పరకాల ప్రభాకర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భర్త. హైదరాబాద్ లో ఉన్న పరకాల ప్రభాకర్ ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అదీ గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను ఆయన ఎత్తి చూపారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో దేశంలో ఐదు కోట్ల ఓట్లు అదనంగా లెక్కింపులో రావడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా 174 నియోజకవర్గాల్లో ఓట్ల శాతం పోల్ అయిన దానికంటే పెరిగితే మిగిలిన చోట్ల ఓట్ల శాతం తగ్గిందంటూ పరకాల అన్నారు. గత ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా పోలయిన ఓట్ల కటే ఐదు కోట్ల ఓట్లు లెక్కింపులో అదనంగా వచ్చాయని ఆయన చెప్పడం మాట అటుంచితే ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల విషయాలను కూడా ప్రస్తావించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో 49 లక్షల ఓట్లు అదనంగా కౌంటింగ్ లోకి రావడాన్ని పరకాల ప్రభాకర్ చెప్పడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అందుకే గెలిచే వాళ్లు ఓడిపోయారు.. ఓడిపోయే వాళ్లు గెలిచారంటూ కామెంట్స్ చేశారు. గత ఎన్నికల్లో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమిలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేనలకు అధికారం దక్కింది. ఈవీఎంలో జరిగిన లోపాల వల్లనే తమకు అన్యాయం జరిగిందంటూ ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ పదే పదే ఆరోపణలు చేస్తుంది. ఒంగోలులో పోటీ చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం న్యాయస్థానాన్ని ఆశ్రయించి తిరిగి లెక్కించాలని కోరారు. వైసీపీ నేతలకు కేవలం పదకొండు సీట్లకు మాత్రమే పరిమితం కావడంతో వారు విమర్శలకు దిగారు. ఇప్పుడు చంద్రబాబుకు ఒకనాడు సన్నిహితంగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలతో మరోసారి ఈ విషయం టాపిక్ గా మారింది. పరకాల ప్రభాకర్ వద్ద ఏ ఆధారాలున్నాయన్నది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పకపోవడం విశేషం. ఫలితాలు తారుమారు కావడానికి అధిక ఓట్లు పోలవ్వడమే కారణమని పరకాల వ్యాఖ్యలలో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది.

# కొండకు ఢీకొన్న లారీ..

## డ్రైవర్ మృతి..
## భారీగా ట్రాఫిక్ జామ్

గిద్దలూరు,ప్రకాశం జిల్లా గిద్దలూరు టు నంద్యాల హైవే ఘాటు రోడ్డులో కర్నూలు నుండి విజయవాడకు టీజీ వెంకటేష్ ఫ్యాక్టరీ నుండి కెమికల్ లోడుతో లారీ విజయవాడ బయలుదేరి వస్తుండగా గిద్దలూరు ఘాట్ రోడ్డు నందు మలుపు వద్ద గురువారం తెల్లవారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి కొండకు ఢీకొట్టింది. ఘటనలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ రోడ్డు కు అడ్డంగా నిలిచిపోయింది .గిద్దలూరు టు నంద్యాల కు వాహనాలు పోవడానికి వీలు లేకుండా లారీ ఉండడంతో సుమారు ఒక కిలోమీటర్ మేరకు వాహనాలు నంద్యాల వైపు గిద్దలూరు వైపు నిలిచిపోయాయి.

# మీ జుట్టు ఒత్తుగా మరియు పొడవుగా పెరగడానికి రైస్ వాటర్ ఎలా ఉపయోగించాలో మీకు తెలుసా



ఇంట్లోనే జుట్టు సంరక్షణ జుట్టు సంబంధిత సమస్యల నుండి మీరు సులభంగా వదిలించుకోవడానికి ఇక్కడ 5 మార్గాలు ఉన్నాయి. ఈ పద్ధతి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది, దీనిని జుట్టుకు అమృతం అని కూడా పిలుస్తారు. ప్రత్యేక నీటితో జుట్టును ఎలా మృదువుగా చేయాలో ఇక్కడ తెలుసుకోండి. జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి మనం ఏమి చేయము, కొన్నిసార్లు గుడ్డు హెయిర్ మాస్క్‌ని సిద్ధం చేయండి లేదా మెహందీ లేదా మెొంగిదాట్ చికిత్సతో పోషణ చేయండి. అయినప్పటికీ, జుట్టులో గుర్తించదగిన తేడా లేదు. సరికాని పోషకాహారం కాకుండా, అసలైన జుట్టు సమస్య గురించి తెలియకుండా అకస్మాత్తుగా చికిత్స చేయడం కూడా ఒక కారణం. పితృ పక్షంలో చంద్ర గ్రహణం: ప్రాముఖ్యత మరియు ఆచారాలు, గ్రహణ సమయంలో పిండ ప్రధానం చేయవచ్చా? ఈ చికిత్సలన్నింటినీ పక్కన పెడితే, జుట్టును మృదువుగా మరియు దృఢంగా మార్చుకోవడానికి ఇక్కడ ఒక సులభమైన మార్గం ఉంది. ఇది బియ్యం నీరు, జుట్టును బలోపేతం చేసే ఈ మార్గం శతాబ్దాల నాటిది. పరిశోధన ప్రకారం, జపనీస్ మహిళలు వెంట్రుకలు వేగంగా మరియు మందంగా పెరగడానికి బియ్యం నీటిని ఉపయోగించారు. శాస్త్రవేత్తలు నిర్వహించిన ఒక పరిశోధన ప్రకారం, బియ్యం నీటిలో ఉండే ఇనోసిటాల్ అనే పదార్థం దెబ్బతిన్న జుట్టును వేగంగా రిపేర్ చేయడానికి ప్రోత్సహిస్తుంది, ఇది శిరోజాలను ఆరోగ్యవంతంగా చేస్తుంది. జుట్టుకు చాలా ప్రయోజనాలు ఉంటాయి కొరియన్ గ్లాస్ స్కిన్ పొందడానికి రైస్ వాటర్ మరియు పేస్ట్ యొక్క వివిధ ఉపయోగాలు గురించి మీరు విని ఉండవచ్చు. ఇది జుట్టుకు ఎంత మేలు చేస్తుందో చర్మానికి కూడా అంతే మేలు చేస్తుంది. పరిశోధన ప్రకారం, బియ్యం నీరు దెబ్బతిన్న జుట్టును రిపేర్ చేస్తుంది, దానిని బలపరుస్తుంది మరియు మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. చాలా ప్రయోజనాలతో, మీరు బియ్యం నీటిని 5 మార్గాల్లో ఉపయోగించవచ్చు. నేటి రాశి ఫలాలు: ఈరోజు తులా రాశివారికి అదృష్టం మీకు అనుకూలంగా ఉంటుంది రైస్ వాటర్ స్ప్రే మీరు బియ్యం కడిగిన నీటిని స్ప్రే బాటిల్‌లో ఉంచండి. ఇప్పుడు ఈ నీటిని మీ జుట్టు మరియు స్కాల్ప్‌కు అప్లై చేసి రోజూ స్క్రబ్ చేయండి. ఇది జుట్టు పెరుగుదలను పెంచుతుంది మరియు శిరోజాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. రైస్ వాటర్ షాంపూ తయారు చేయడం ఇలా మీ ఇంట్లో డబ్బు సమస్యలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? అప్పుడు వాస్తు ప్రకారం 'ఇలా' చేయండి. మీరు ఏ షాంపూ వాడుతున్నారో అది మరింత పవర్ ఫుల్ గా తయారవుతుందని మీకు తెలుసా? దీని కోసం, మీరు చేయాల్సిందల్లా బియ్యం నీటిలో కొంచెం షాంపూ కలపండి, ఆపై ఈ మిక్సర్‌తో మీ జుట్టును కడగాలి. అంతే, మీ జుట్టు సిల్కీగా మరియు మెరిసేలా మారుతుంది. ఈ విధంగా మీ జుట్టును శుభ్రంగా ఉంచండి మీరు మీ షాంపూలో బియ్యం నీటిని ఉపయోగించకూడదనుకుంటే, మీ జుట్టును కడగడానికి ఈ నీటిని ఉపయోగించవచ్చు. ఇది జుట్టుకు కండిషన్డ్ లుక్‌ని ఇస్తుంది మరియు పొడిని తొలగిస్తుంది. తల దురద నుంచి ఉపశమనం లభిస్తుంది జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే, ఒక గిన్నెలో బియ్యం నీళ్లను నింపండి, ఇప్పుడు మీ జుట్టును అందులో నానబెట్టి, కాసేపు అలాగే ఉంచుకోండి. ఇది డ్రై హెయిర్‌తో పాటు చుండ్రు మరియు దురద స్కాల్ప్‌ను తొలగిస్తుంది. హెయిర్ స్పా ఇలా జరుగుతుంది మీరు పార్లర్‌లో హెయిర్ స్పా కోసం కనీసం రూ. 1000 ఖర్చు చేస్తారు. ఇప్పుడు అదే ట్రీట్ మెంట్ ను ఇంట్లో ఉచితంగా పొందితే ఎలా ఉంటుంది? దీని కోసం బియ్యం నీళ్లలో పెరుగు, కొబ్బరినూనె కలిపి అప్లై చేయాలి. ఇది జుట్టుకు పోషణ అందించడంతో పాటు చిట్లకుండా చేయడంలో సహాయపడుతుంది.

# ఉల్లిపాయ పొట్టును పారేయకండి..ఇలా చేస్తే జుట్టు రాలడం ఆపి, ఒత్తుగా పెరుగుతుంది

తరచుగా మహిళలు ఉల్లిపాయ పొట్టును వంట చేసేటప్పుడు వాటిని పనికిరానిదిగా భావించి చెత్తబుట్టలో వేస్తారు. కానీ ఉల్లిపాయ తొక్కలు ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మీ జుట్టు సంరక్షణకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయని మీకు తెలుసా. ఎందుకంటే ఉల్లిపాయ పోషకాల గని. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అదే విధంగా ఉల్లిపాయ పొట్టులో కూడా శక్తివంతమైన ఫ్లేవనాయిడ్లు, క్వెర్సెటిన్, ఎల్-ట్రిప్టోఫాన్, కాల్షియం, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు సంబంధిత సమస్యలను తొలగించి జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. జుట్టు పొడవుగా మరియు మెరుస్తూ ఉండటానికి ఉల్లిపాయ తొక్కలను ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం. ఉన్ని అప్పం లేకుండా ఓనం అసంపూర్ణం..ఈ స్వీట్ తో ఓనం మరింత స్పెషల్ జుట్టు సంరక్షణలో ఉల్లిపాయ పొట్టు ఏవిధంగా సహాయపడుతుంది ఉల్లిపాయ తొక్కలు జుట్టు రాలడాన్ని ఆపుతాయి ఉల్లిపాయ తొక్కలను నీటిలో ఉడకబెట్టి, చల్లార్చి, ఆపై ఈ నీటితో తలపై కొంత సమయం పాటు మసాజ్ చేసిన తర్వాత, జుట్టును కడగాలి. ఇది చుండ్రు సమస్యను తొలగిస్తుంది, ఇది కాకుండా, కలబందను ఉల్లిపాయ తొక్క నీటిలో కలిపి అప్లై చేయండి. ఇది చుండ్రును పోగొట్టడమే కాకుండా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. అలాగే ఉల్లిపాయ పొట్టును మిక్సీలో మెత్తగా రుబ్బుకుని, కలబందతో కలిపి అప్లై చేసుకోవచ్చు. హెయిర్ టోనర్ ఈ నెలలో మాలవ్య రాజయోగం వల్ల ఈ రాశుల వారికి ధనాన్ని, అదృష్టాన్ని ప్రసాదిస్తుంది.! ఆస్తులు, కొత్త వాహనాలు మీ పొడి మరియు నిర్జీవమైన జుట్టుతో మీరు ఇబ్బంది పడుతుంటే, మీరు ఉల్లిపాయ తొక్కలను హెయిర్ టోనర్‌గా ఉపయోగించవచ్చు. ఈ ఉల్లిపాయ టోనర్‌ను తయారు చేయడానికి, ఉల్లిపాయ పొట్టును వాటి రంగు గోధుమ రంగులోకి వచ్చే వరకు నీటిలో ఉడకబెట్టండి. జుట్టు పెరుగుదల ఉల్లిపాయ తొక్కతో టీ తయారు చేసి, దానితో మీ జుట్టును శుభ్రం చేసుకోండి. ఉల్లిపాయ తొక్కలు జుట్టు మీద ఎఫెక్టివ్ గా పనిచేస్తాయి. ఇందులో చాలా ఎక్కువ మొత్తంలో సల్ఫర్ ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఏర్పడటానికి సహాయపడుతుంది, ఇది జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. మీ ఇంట్లో డబ్బు సమస్యలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? అప్పుడు వాస్తు ప్రకారం 'ఇలా' చేయండి. జుట్టు రంగు మీ జుట్టు అకాలంగా బూడిద రంగులోకి మారడం ప్రారంభించినట్లయితే, ఉల్లిపాయ పొట్టు కూడా దీనికి పరిష్కారాన్ని కలిగి ఉంటాయి. ఉల్లిపాయ పొట్టులు జుట్టు పెరుగుదలను పెంచడమే కాకుండా మంచి సహజమైన హెయిర్ డైగా కూడా పనిచేస్తాయి. దీని కారణంగా జుట్టు బంగారు గోధుమ రంగును పొందుతుంది. దీన్ని చేయడానికి, ఉల్లిపాయ తొక్కలను నీటిలో ఒక భాగానికి వేసి సుమారు గంటసేపు ఉడకబెట్టండి. దీని తరువాత, రాత్రిపూట చల్లబరచడానికి వదిలివేయండి. మరుసటి రోజు ఈ నీటిని ఫిల్టర్ చేసి జుట్టుకు పట్టించాలి. జుట్టు కడగడానికి ముందు 30 నిమిషాలు ఆరనివ్వండి. ంటలవతీబితిబవఎవనిబి చుండ్రును దూరం చేస్తుంది మారుతున్న వాతావరణంలో ప్రజలు తరచుగా చుండ్రు సమస్యను ఎదుర్కొంటారు. దీని కారణంగా జుట్టు వేగంగా రాలడం ప్రారంభమవుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు ఈ సమస్యను వదిలించుకోవడానికి ఉల్లిపాయ పొట్టు సహాయం తీసుకోవచ్చు. ఈ నివారణ కోసం, ఉల్లిపాయ పొట్టును నీటిలో బాగా ఉడకబెట్టి, ఫిల్టర్ చేసి చల్లబరచండి. నీరు చల్లబడినప్పుడు, ఈ నీటితో తలకు మసాజ్ చేసి జుట్టును కడగాలి. చర్మం కోసం ఉల్లిపాయ పొట్టు ఉల్లిపాయ తొక్కలో విటమిన్ ఎ, సి మరియు ఇ ఉంటాయి. కాబట్టి ఇది మీ చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఉల్లిపాయ తొక్క నీటిలో శెనగపిండి మరియు చిటికెడు పసుపు వేసి పేస్ట్ చేయండి. దీన్ని మీ ముఖంపై 15 నుండి 20 నిమిషాల పాటు అప్లై చేసి, ఆపై మీ ముఖం కడగాలి. ఈ ప్యాక్‌ని వారానికి రెండు సార్లు వేసుకోవడం వల్ల ముఖంపై ఉన్న మచ్చలు తొలగిపోతాయి.





# పొరపాటున కూడా వీటిని నేరుగా ముఖంపై అప్లై చేయకండి, ఉన్న అందం కాస్తా పాడవుతుంది

మార్కెట్ నుండి వంటగది వరకు చాలా విషయాలు ఉన్నాయి, అవి మన చర్మానికి ప్రయోజనకరంగా మనం భావిస్తాం, అయితే వాటిని నేరుగా ముఖంపై ఉపయోగించడం వల్ల అందానికి బదులుగా చర్మానికి హాని కలుగుతుంది. మీ చర్మం పాడవకూడదని మీరు కూడా కోరుకుంటే, పొరపాటున కూడా ముఖానికి నేరుగా అప్లై చేయకూడని కొన్ని పదార్థాలను ఇక్కడ తెలియజేస్తున్నాము, వాటిపై జాగ్రత్తగా ఉండండి. మీ చర్మాన్ని కాపాడుకోండి. ఈ రాశుల వారు అన్నింటిలోనూ పర్ఫెక్ట్.ఇందులో మీ రాశి ఉందా? నిమ్మరసం తక్షణ గ్లో కోసం తరచుగా మనం నిమ్మరసం లేదా దాని పై తొక్కను ముఖంపై అప్లై చేస్తాము, కానీ నిజానికి ఇది చర్మానికి హాని కలిగిస్తుంది. పరిశోధన ప్రకారం, దీన్ని నేరుగా చర్మానికి పూయడం వల్ల చర్మం ఎర్రగా మారుతుంది మరియు దద్దుర్లు లేదా అలెర్జీలను పెంచుతుంది. కాబట్టి ఈ రెసిపీలో మరేదైనా మిక్స్ చేసినా నేరుగా ముఖానికి రాసుకోకండి. ఆవాల నూనె ఆవాల నూనెను పురాతన కాలం నుండి శరీరం మరియు ముఖానికి అప్లై చేయడానికి ఉపయోగిస్తున్నారు, దీనికి అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ ప్రయోజనాలతో వచ్చేది దాని ప్రతికూలతలను కూడా కలిగి ఉంటుంది. ప్రతి ఒక్కరి చర్మం రకం భిన్నంగా ఉంటుంది మరియు మీ చర్మంపై ప్రభావం చూపకపోతే మీ చర్మం నల్లగా మారే అవకాశం ఉంది. ఇది కాకుండా, ఎరుపు మొటిమలు మరియు మచ్చలు ఏర్పడవచ్చు. ఈ నెలలో మాలవ్య రాజయోగం వల్ల ఈ రాశుల వారికి ధనాన్ని, అదృష్టాన్ని ప్రసాదిస్తుంది.! ఆస్తులు, కొత్త వాహనాలు వెల్లుల్లి ఉపయోగం చర్మ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి మనం వంటగదిలోని కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. నిపుణుల ప్రకారం, వెల్లుల్లిని నేరుగా ముఖంపై ఉపయోగిస్తే దద్దుర్లు, ఎగ్జిమా మరియు వాపులకు కారణమవుతాయి. కాబట్టి ముఖానికి ముఖ్యంగా వేడిలో వెల్లుల్లిని ఉపయోగించకండి. ఉప్పు వాడకం మీ ఇంట్లో డబ్బు సమస్యలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? అప్పుడు వాస్తు ప్రకారం 'ఇలా' చేయండి.మీద చర్మం మిగిలిన శరీర భాగాల కంటే చాలా సున్నితంగా ఉంటుంది, అందుకే ఉప్పును ఉపయోగించడం వల్ల ముఖానికి హానికరం అని నిరూపించవచ్చు. చర్మవ్యాధి నిపుణులు ప్రకారం, చర్మాన్ని ఉప్పుతో స్క్రబ్ చేయడం లేదా ఉప్పు నీటిని ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారుతుంది. దీని కారణంగా ముఖం మీద చుండ్రు లేదా దురద సమస్య పెరుగుతుంది. కాబట్టి ఉప్పు వాడకూడదు. బేకింగ్ సోడా ఇంటి నివారణలలో బేకింగ్ సోడాను ఉపయోగించడం గురించి మీరు విని ఉండవచ్చు

# గుండెపోటు మరియు కార్డియాక్ అరెస్ట్ మధ్య తేడా ఏమిటి?




ప్రపంచంలో మరణాలకు ప్రధాన కారణం గుండె సంబంధిత వ్యాధులు. గత దశాబ్ద కాలం వరకు వృద్ధులపై దాడి చేసే గుండె జబ్బులు ఇప్పుడు యువతతో పాటు ఆరోగ్యవంతులను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో చాలా మంది సెలబ్రిటీలు గుండె జబ్బులతో చనిపోవడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ రోజుల్లో చాలా మంది అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కానీ మనం ఒక వ్యాధి అని అనుకునేది కొన్నిసార్లు మరొకటి కావచ్చు. అదేవిధంగా, హార్ట్ ఎటాక్ మరియు కార్డియాక్ అరెస్ట్ గురించి ప్రజలు చాలా గందరగోళంగా ఉన్నారు. ఈ రెండింటి మధ్య తేడాను వారు నిజంగా గమనించరు. కానీ రెండింటి లక్షణాలు చాలా భిన్నంగా ఉంటాయి. అందువల్ల, రెండింటి మధ్య వ్యత్యాసాన్ని గమనించడం ముఖ్యం. ఈ వ్యత్యాసాన్ని గమనించినప్పుడు ఒక వ్యక్తి జీవించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. స్ట్రెస్ (ఒత్తిడి) మంచిదే..వీర్య కణాల కదలికలను కార్డియాక్ అరెస్ట్ అంటే ఏమిటి? గుండె అకస్మాత్తుగా శరీరం చుట్టూ రక్తాన్ని పంప్ చేయడం ఆపివేయడాన్ని కార్డియాక్ అరెస్ట్ అంటారు. గుండె రక్తాన్ని పంప్ చేయడం ఆపివేసినప్పుడు, మెదడు ఆక్సిజన్‌ను కోల్పోతుంది. రోగి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగి ఉంటాడు మరియు అపస్మారక స్థితికి చేరుకుంటాడు. గుండెపోటు అంటే ఏమిటి? ధమని అకస్మాత్తుగా బ్లాక్ అయినప్పుడు గుండెపోటు వస్తుంది. గుండెకు రక్త ప్రసరణ పరిమితం చేయబడింది. ఈ అడ్డంకి ప్రధానంగా కొరోనరీ ధమనులలో ఫలకం ఏర్పడటం వలన ఏర్పడుతుంది. రక్తం గడ్డకట్టినప్పుడు, రక్త ప్రసరణ పూర్తిగా నిరోధించబడుతుంది. కార్డియాక్ అరెస్ట్ యొక్క లక్షణాలు అనేక కారణాల వల్ల కార్డియాక్ అరెస్ట్ సంభవించవచ్చు. వారిలో గుండెపోటు చాలా సాధారణం. కార్డియాక్ అరెస్ట్ కారణంగా, రోగి అకస్మాత్తుగా డిజ్జి మరియు మూర్ఛపోతాడు. తేలికపాటి ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అశాంతి, తల తిరగడం వంటి కొన్ని లక్షణాలు దాడికి ముందు కనిపిస్తాయి. గుండెపోటు లక్షణాలు గుండెపోటు అకస్మాత్తుగా వచ్చినప్పటికీ, దాని లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. దీన్ని ఎప్పుడూ విస్మరించవద్దు. మొదట, మైకము మొదలవుతుంది. అప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. ఎడమ చేయి నొప్పులు, చేతులు మరియు కాళ్ళు వాపు ఉంటాయి. బరువు, నొప్పి, వికారం, అజీర్ణం, పొత్తికడుపు నొప్పి, శ్వాస ఆడకపోవడం, చలికి చెమటలు పట్టడం, అలసట మరియు తల తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. కార్డియాక్ అరెస్ట్ అంటే గుండెపోటు ఒకటేనా? కార్డియాక్ అరెస్ట్ మరియు హార్ట్ ఎటాక్ రెండూ ఒకేలా కనిపిస్తాయి. అయితే ఈ రెండూ చాలా భిన్నమైనవి. గుండెపోటు, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ అని పిలుస్తారు. గుండెకు రక్త ప్రసరణలో అకస్మాత్తుగా అంతరాయం ఏర్పడటాన్ని స్ట్రోక్ అంటారు. గుండె యొక్క ఒక భాగానికి రక్త ప్రవాహం తగ్గినప్పుడు లేదా లేనప్పుడు ఇన్ఫార్క్షన్ సంభవిస్తుంది. అంటే గుండె పని చేస్తున్నప్పటికీ సమర్థవంతంగా పని చేయడం లేదు. కార్డియాక్ అరెస్ట్‌లో, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోతుంది. సాధారణంగా ఇది గుండె యొక్క 'ఎలక్ట్రికల్' వ్యవస్థలో సమస్య కారణంగా ఉంటుంది. గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు మెదడుతో సహా శరీరం అంతటా రక్తం ప్రవహించదు. ఇది సమస్యను పెంచుతుంది. మీ ప్రాణం కాపాడబడుతుందా? ఈ రెండు రకాలలో ప్రాణాలను రక్షించే అవకాశాలు భిన్నంగా ఉంటాయి. గుండె ఆగిపోవడంతో ఆసుపత్రికి చేరుకోలేని 90 మంది చనిపోయారు. కార్డియాక్ అరెస్ట్ జరగడానికి కొన్ని నిమిషాల ముందు అఖఖీ చేస్తే, జీవించే అవకాశం రెండు నుండి మూడు శాతం పెరుగుతుంది. అయితే, గుండెపోటు తీవ్రత కొంచెం తక్కువగా ఉంటుంది. ఎందుకంటే అందులో బ్లాక్ చేయబడిన ధమని సరైన చికిత్సతో త్వరగా తెరవబడుతుంది.


# సీనియర్ సిటిజన్స్ కి ఆయుష్మాన్ భారత్‌లో ఉచిత చికిత్స !ఏజ్ లిమిట్?

నేటి వాతావరణంలో వృద్ధుల వైద్య ఖర్చులే పెద్దపీట వేస్తున్నాయి.. అయితే ఆ ఆందోళనలకు కాస్త ఉపశమనం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఉచిత చికిత్స పథకాన్ని ప్రకటించింది.. 70 ఏళ్లు పైబడిన పౌరులందరికీ కేబినెట్ ఆమోదం తెలిపింది. సంవత్సరానికి 5 లక్షల వరకు ఉచిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం పొందడానికి ఆదాయం ప్రమాణం కాదు. 70 ఏళ్ల వృద్ధులందరినీ వివక్ష లేకుండా చూస్తామని ప్రకటించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 70 ఏళు పైబడిన వృద్ధులందరికీ రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ పథకం నుండి ఇప్పటికే లబ్ది పొందుతున్న వారు చికిత్స కోసం రూ. .5 లక్షలు చెల్లించవచ్చు. పిల్లలు మొబైల్ ఫోన్ ముట్టకుండా టీచర్ చేసిన పనికి ప్రశంసలు కురిపిస్తున్నారు..అలాగే విమర్శలు కూడా.. ఈ నోటిఫికేషన్ వల్ల దేశవ్యాప్తంగా 4.5 కోట్ల కుటుంబాల్లోని 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద లబ్ది పొందేందుకు అర్హులైన సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక గుర్తింపు కార్డును అందజేస్తామని కూడా మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం గమనార్హం. ఈ ఆయుష్మాన్ భారత్ పథకానికి ఎవరు అర్హులు? ప్రస్తుత నోటిఫికేషన్ ప్రకారం, 70 ఏళ్లు పైబడిన భారతీయ పౌరులందరూ దేశంలో ఉచిత చికిత్సకు అర్హులు. కుటుంబ ప్రాతిపదికన సంవత్సరానికి రూ.5 లక్షల విలువైన వైద్యం అందించబడుతుంది. అలాగే, ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ఆరోగ్య బీమా పథకంలో భాగమైన 70 ఏళ్లు పైబడిన వారికి సంవత్సరానికి రూ. 5 లక్షల అదనపు చికిత్స ప్రయోజనం లభిస్తుంది. ఇది కుటుంబంలోని ఇతర సభ్యుల మధ్య పంచుకోకూడదు. ఆయుష్మాన్ భారత్ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ ప్రాయోజిత ఆరోగ్య బీమా పథకం. ప్రస్తుతం ఈ పథకం ద్వారా 12 కోట్ల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. దేశంలో ఆర్థికంగా వెనుకబడిన 40 శాతం మందికి ఈ పథకం పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇతర బీమాలు ఉన్న వ్యక్తులు ఈ ప్లాన్‌ని పొందగలరా? నేటి రాశి ఫలాలు: ఈరోజు తులా రాశివారికి అదృష్టం మీకు అనుకూలంగా ఉంటుంది ప్రైవేట్ ఆరోగ్య బీమా లేదా రాష్ట్ర ప్రభుత్వ బీమా పథకం ఉన్న 70 ఏళ్లు పైబడిన వ్యక్తులు ఆయుష్మాన్ భారత్ ఉచిత చికిత్స ప్రయోజనాలను పొందవచ్చు. ఒక కుటుంబంలో 70 ఏళ్లు పైబడిన ఇద్దరు సభ్యులుంటే వారి మధ్య రూ.5 లక్షలు పంచుకుంటారు. ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందజేస్తుండగా, పెరుగుతున్న చికిత్స ఖర్చును దృష్టిలో ఉంచుకుని ఈ పథకం పరిధిని రూ.10 లక్షలకు రెట్టింపు చేయనున్నట్టు ఇటీవల చర్చ జరిగింది. కేంద్రం ఈ పథకం పరిధిని సాధారణ ప్రజలకు విస్తరింపజేస్తే, ఇది దేశంలోని 50 కోట్ల మంది ప్రజలకు మరియు 5 నుండి 7 కోట్ల మంది వృద్ధులకు (వృద్ధులకు) తీవ్రమైన వ్యాధుల చికిత్సలో భారీ ఉపశమనం అందిస్తుంది. ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్ యొక్క ప్రయోజనాలు బ్రేక్ ఫాస్ట్ కు భలే రుచిగా ఉంటుంది ఆయుష్మాన్ భారత్ కార్డ్ హోల్డర్లు రోగ నిర్ధారణ, వైద్య సంప్రదింపులు, ప్రీ-హాస్పిటలైజేషన్ సేవలు, ఎఅజ మరియు నాన్-ఎఅజ చికిత్స, వైద్య పరికరాలు, ప్రయోగశాల పరీక్షలు, పడక సౌకర్యాలు, ఆసుపత్రిలో ఆహారం మరియు పానీయాల సౌకర్యాలు మరియు డిశ్చార్జ్ తర్వాత 15 రోజువారీ వంటి అనేక రకాల చికిత్స సౌకర్యాలను పొందుతారు. చికిత్స ఖర్చులు కూడా ఈ పథకం కింద కవర్ చేయబడతాయి.






# సినిమాల్లో విఎఫ్ఎక్స్ కీలక భూమిక



ఈ మధ్య అనేక సినిమాలు ఆలస్యం కావడం..దానికి విఎఫ్ఎక్స్ కోసం ఆలస్యం అయ్యిందని దర్శకులు చెప్పడం చూస్తున్నాం. సినిమాల్లో ఇప్పుడు విఎఫ్ఎక్స్ కీలకంగా మారింది. సినిమాలలెవల్ పెంచేది అవే. టాలీవుడ్ సినిమాల లెవెల్ తారాస్థాయికి చేరడంలో వీటి పాత్ర ఎందో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సినిమా మేకింగ్ లో కొత్త టెక్నాలజీస్ ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీలలో 'గ్రాఫిక్స్' ప్రేక్షకుల కోసం భారీ విజువల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మధ్య సినిమాలను గమనిస్తే.. భారీ చిత్రాలు చెప్పిన టైంలో ప్రేక్షకులు ముందుకు రావడం కష్టం అవుతుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న పాన్-ఇండియా సినిమాల రీసెంట్ రిలీజ్‌లు గ్రాఫిక్స్ ఆలస్యాల కారణంగా వాయిదా పడడం సాధారణంగా మారింది.ప్రస్తుతం సినిమాలలో విజువల్ ఎఫెక్ట్స్ కీ రోల్ ప్లే చేస్తూ.. ఇండియన్ సినిమాను గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్, హిస్టారికల్ సినిమాల్లో గ్రాఫిక్స్ మరింత కీలకంగా మారుతోంది. మేకర్స్ ఈ క్రాఫ్ట్‌పై ఎక్కువ టైం కేటాయిస్తూ భారీగా ఖర్చులు పెట్టుతున్నారు. అయితే కొంతమంది మేకర్స్ ఈ పరిస్థితిని తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తున్నారు. 'మిరాయి' వంటి సక్సెస్ స్టోరీస్ టాలీవుడ్‌కు కొత్త దిశను చూపించాయని అనవచ్చు. ఇదివరకు 'హనుమాన్' సినిమా కూడా అంతే. ఈ నేపథ్యంలో పాత గ్రాఫిక్స్ టీమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ ఎంపిక చేయడం జరుగుతోంది. ఇలా రాబోయే సినిమాల్లో గ్రాఫిక్స్ విషయంలో కొత్త ట్రెండ్ ఏర్పడుతోంది. చివరికి ఈ ఫార్ములా అన్ని సినిమాలకు వర్క్ అవుతుందా అనే సందేహం మాత్రం కొనసాగుతూనే ఉంది.





# మిత్రమండలి కుటుంబ కథా చిత్రం




ఈసారి దీపావళి పండగ సంబరాల్ని తొందరగా థియేటర్లలోకి తీసుకొస్తున్నామని, అందరూ కుటుంబంతో కలిసి మా సినిమా చూస్తూ ఆనందంగా సమయాన్ని గడపొచ్చన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'మిత్రమండలి'. నిహారిక.ఎన్.ఎమ్ కథానాయిక. రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులు. విజయేందర్ దర్శకత్వం వహించారు. కల్యాణ్ మంతెన, భాను ప్రతాప, విజయేందర్ రెడ్డి తీగల నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. కథానాయకుడు శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రియదర్శి మాట్లాడుతూ ఈ సినిమా నచ్చకపోతే, తదుపరి వచ్చే నా సినిమా చూడకండి. నాకు నాని అన్న నేర్పించిన మాట ఇది. సినిమాని ఎలా ప్రేమించాలో నేర్పించిన అన్న ఆయన. సినిమాపై నాకున్న నిబద్ధతతో, ప్రేక్షకులపై నాకున్న ప్రేమతో చెబుతున్న మాట ఇది. వచ్చే నా సినిమా ఏదైనా సరే, ఇది నచ్చకపోతే మాత్రం చూడకండి. సినిమాని చూసుకున్నాక నాకు కలిగిన నమ్మకంతోనే ఈ మాట చెబుతున్నా అన్నారు.చిత్ర సమర్పకులు బన్నీ వాస్ మాట్లాడుతూ స్వచ్ఛమైన కుటుంబ వినోదం ఉన్న సినిమా ఇది. పిల్లలతో కలిసి సినిమా చూస్తూ హాయిగా ఆస్వాదించవచ్చు. దీపావళికి ముందు మేమే వస్తున్నాం. తొలి సిక్సర్ మాదే. ఆ తర్వాత వచ్చే సినిమాలూ సిక్స్‌లు కొట్టాలి. అందరూ ఎదగాలి, పరిశ్రమ బాగుండాలి. అంతేకానీ పక్క సినిమాని తొక్కుతూ, మనం మాత్రమే ఎదగాలని ఆశపడితే ఎవ్వరేం చేయలేం. ఇక్కడ సినిమా బాగుంటే చూస్తారు. బాగో లేకపోతే ఎవ్వరిదైనా సరే, పక్కనపెడతారు. గౌరవం ఇవ్వాల్సింది ప్రేక్షకులకు. మా సినిమాపై ఎవరెన్ని ట్రోలింగ్స్ చేసినా సరే నా విజయం ఉందని నాకు తెలుసు. ఎవ్వరైనా ఆరోగ్యకరంగా పోటీపడదాం' అన్నారు.

# చిరుతో జత కట్టేందుకు వస్తున్న వెంకీ




టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.





# 20నుంచి ఓటీటీలోకి మళయాల మిరాజ్

మలయాళ సినిమా ఇండస్ట్రీలో థ్రిల్లర్ జానర్‌కు పెట్టింది పేరు జీతు జోసెఫ్. 'దృశ్యం' సిరీస్‌తో పాన్ ఇండియా లెవెల్‌లో గుర్తింపు సాధించిన ఈ దర్శకుడు ప్రస్తుతం 'దృశ్యం 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. అయితే అతని దర్శకత్వంలో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'మిరాజ్'. ఆసిఫ్ అలీ, అపర్ణ బాలమురళి లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ చిత్రం ఓటీటీని లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సోని లివ్‌లో ఈ చిత్రం అక్టోబర్ 20 నుంచి మలయాళంతో పాటు తమిళం, కన్నడ, హిందీ, తెలుగు భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అభిరామి (అపర్ణ బాలమురళి) తన ప్రేమికుడు కిరణ్ (హకీమ్ షాజహాన్)ను పెళ్లి చేసుకోవాలని ప్లాన్ చేస్తుంది. అయితే అభిరామికి పోలీస్ స్టేషన్ నుంచి కబురు రాగా.. సడన్‌గా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అభిరామికి కిరణ్ రైలు ప్రమాదంలో మరణించాడనే షాకింగ్ న్యూస్ వస్తుంది. ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోకముందే.. ఓ పోలీస్ ఆఫీసర్ (సంపత్ రాజ్), రౌడీ (శరవణన్), ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ (ఆసిఫ్ అలీ) వంటి వ్యక్తులు అభిరామిని ఓ మిస్టీరియస్ హార్డ్ డిస్క్ గురించి ప్రశ్నల వర్షం కురిపిస్తారు. అయితే ఆ హార్డ్ డిస్క్‌లో ఏముంది? కిరణ్ మరణం వెనుక రహస్యం ఏమిటి? అభిరామి ఈ డేంజర్ నుంచి ఎస్కేప్ అవుతుందా? అనేది ఈ సినిమా ఇతివృత్తం.

# ధమకు పోటీగా వస్తోన్న 'ఏక్ దీవానేకి దీవానియాత్'

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో ఫిఫ్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీగా వస్తున్న థమ అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ముంజ్య ఫేం ఆదిత్య సర్పోత్థర్ దర్శకుడు. సికిందర్ ఫ్లాప్ తర్వాత నేషనల్ క్రష్ నుండి వస్తోన్న బాలీవుడ్ ఫిల్మ్ ఇదే. ఈ సినిమా కోసం భారీగా ఖర్చుపెట్టింది మడాక్ ఫిల్మ్స్. బాలీవుడ్ ప్రేక్షకులు ఈ ఏడాది హిస్టారికల్ డ్రామా తర్వాత కాస్తో కూస్తో ఆడియన్స్ కనెక్ట్ అయ్యారంటే అవి రొమాంటిక్ లవ్ స్టోరీలకే. సైయారాకు బ్లాక్ బస్టర్ హిట్టిచ్చిన బీ టౌన్ ఆడియన్స్. గతంలో ఫ్లాపైన రొమాంటిక్ స్టోరీ 'సనమ్ తేరీ కసమ్'ను ఈ ఏడాది రీ రిలీజ్ చేస్తే సూపర్ హిట్ చేశారు. ఈ సినిమా ఇచ్చిన స్ఫూర్తితో హర్షవర్ధన్ రాణెళి మరో సారి రొమాంటిక్ డ్రామా 'ఏక్ దీవానేకి దీవానియాత్' తో థమకు పోటీగా అక్టోబర్ 21నే దిగబోతున్నాడు. థమతో హిట్ కొట్టాలని గట్టిగా కోరుకుంతుంది రష్మీక. అందుకోసం అందాలు కూడా ఆరబోసింది. మరి నార్త్ ఆడియన్స్ ఈ దీవాళికి ఎవరి ఖాతాలో హిట్టేస్తారే చూడాలి.



## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు



వేటపాలెం అక్టోబర్ 16 :గత నెల19 మరియు ఈనెల 8, 9,10 తేదీలలో పందిళ్ళపల్లి, కోలలపూడి, ఇంకొల్లు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, చీరాల డివిజన్ స్థాయి ఆటల పోటీలలో వేటపాలెం లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మహమ్మద్. నహిద తెలియజేశారు. అండర్ -17 విభాగంలో 100, 400మీ.లో కాటంరాజు, 200 మీ.లో కిషోర్, హైజంప్ లో రహీం, ఖోఖోలో కాలీషా, కబడ్డీ లో కాటంరాజు, చెస్ లో గోపికృష్ణ, వాలీబాల్ లో కిషోర్, 5కి.మీ, 3కి.మీ. రన్నింగ్ లో గృహత్, శ్రీను, అండర్ -14 విభాగంలో 200 మీ. 400 మీ. మరియు వాలీబాల్ లో వినయ్ కుమార్, 400మీ.లో సతీష్ కుమార్, చెస్ లో దేవరాజు, ఖోఖోలో చందు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది క్రీడాకారులను, పిఈటి కె. మమతను అభినందించారు.

## అంగన్వాడీ సెంటర్లలో పోషకాహార మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

బాపట్ల అక్టోబర్16, )బాపట్ల ప్రాజెక్ట్ పడమర, బాపట్ల సెక్టార్ స్టువర్టుపురం పరిధిలో సిడిపిఓ లక్ష్మీపార్వతి ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జంక్ ఫుడ్ మానవ ఆరోగ్యంపై కలిగించే హానికారక ప్రభావాలపై అవగాహన కల్పించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఘనంగా నిర్వహించి, వారికి పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీపార్వతి మాట్లాడుతూ, వంట చేసేముందు, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు కడుక్కోవాలని సూచించారు. శుభ్రత పాటించకపోతే కనిపించని సూక్ష్మజీవుల వల్ల అనారోగ్యాలు వస్తాయని హెచ్చరించారు. సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ, పిల్లలకు సమతుల్యమైన ఆహారం అందకపోతే వారి ఎత్తు, బరువు వయసుకు తగ్గట్లు ఉండవని, కొంతమంది పిల్లల్లో ఒబేసిటీ సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీల్లో ఆటపాటలతో పాటు విద్య, సామాజిక మరియు మానసిక అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడీ కార్యకర్తలు శేష కుమారి, ఫాతిమా, సుధా, ఇందిరా, స్వాతి, నాగలక్ష్మి, పద్మావతి, అంగన్వాడీ ఆయాలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## చీరాలలో సెయింట్ ఆన్స్ కాలేజ్‌లో ఆర్కిటెక్టింగ్ ది క్లౌడ్ పై మూడు రోజుల వర్క్‌షాప్

వేటపాలెం అక్టోబర్ 16(చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఆర్కిటెక్టింగ్ ది క్లౌడ్ ఎఐ ఫర్ ఎమర్జింగ్ ఇంజినీర్స్ అనే అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ విషయాన్ని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తంగా ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం, సైబర్ సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ నాల్గవ సంవత్సర విద్యార్థుల కోసం ఈ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని విక్షా టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సిహెచ్. గోపిరాజు నేతృత్వంలో నిర్వహించారు అని డా. యస్. ఇంద్రనీల్ సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి తెలిపారు. వర్క్‌షాప్ ప్రారంభ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జగదీష్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఆధారంగా క్లౌడ్ కంప్యూటింగ్ ప్రాధాన్యతను వివరిస్తూ, డేటాను సురక్షితంగా నిల్వ చేసి వివిధ అవసరాలకు ఎలా ఉపయోగించుకోవచ్చో విద్యార్థులకు వివరించారు. క్రియేటివ్ ప్రాక్టికల్స్‌లో సిహెచ్. గోపిరాజు విద్యార్థులకు క్లౌడ్ అకౌంట్లను సృష్టించడం, డేటాను సురక్షితంగా నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. చివరి రోజున విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిస్తూ సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా. సి. సుబ్బారావు డైరెక్టర్ ? అగ్రిడిటేషన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## బాపట్ల జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

బాపట్ల అక్టోబర్ 16 బాపట్ల జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి సమగ్ర చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం బాపట్ల సూర్యలంక బీచ్‌లో సూపర్ జీఎస్టీ ? సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన శాండ్ ఆర్ట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ శాండ్ ఆర్ట్ ఈ నెల 19వ తేదీ వరకు బీచ్‌లో ప్రదర్శనకు ఉంచనున్నట్లు తెలిపారు. పర్యాటకులు ఈ ప్రదర్శనను తప్పక వీక్షించాలని ఆయన సూచించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం రూ.97.52 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. సూర్యలంక బీచ్‌లో టాయిలెట్లు, స్నానపు షవర్లు, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్, క్లాత్ చేంజ్ రూమ్స్, పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం భాగంగా వారం రోజుల పాటు "షాప్ ఫెస్టివల్"ను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో జీఎస్టీ సేవింగ్స్‌తో పాటు వ్యాపారులు అదనపు డిస్కౌంట్లు అందిస్తారని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల రామాపురం బీచ్‌లో జరిగిన ఘటన విచారకరమని పేర్కొన్న కలెక్టర్, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా 15 మంది స్విమ్మర్లను బీచ్ వద్ద నియమించినట్లు తెలిపారు. సముద్ర స్నానానికి వచ్చే వారు మద్యం సేవించి రావద్దని, సముద్రంలో లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే రక్షణ చర్యలు చేపట్టేందుకు నాలుగు బోట్లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్, జీఎస్టీ స్టేట్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ గ్లోరియా కుమారి, బాపట్ల ఆర్డీవో పి. గ్లోరియా, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి జీఎస్టీ 2.0 తహసిల్దార్ శ్రీ చరణ్

అద్దంకి అక్టోబర్ 16 పేద ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించడానికి జీఎస్టీ 2.0 సంస్కరణలను ప్రభుత్వం అమలు చేస్తుందని అద్దంకి మండల తహసిల్దార్ శ్రీ చరణ్ అన్నారు గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో కలవకూరు రోడ్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు జీఎస్టీ పై అవగాహన ఆటో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీని తహ సిల్దార్ శ్రీ చరణ్ వాణిజ్య పన్నుల శాఖ అధికారి పి మల్లికార్జున రావు రవాణా శాఖ అధికారి కిషోర్ బాబు జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ జిల్లా అధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజలు వినియోగించి ఎలక్ట్రికల్ వస్తువులు మందులపై జిఎస్టి భారం ప్రజలకు తగ్గిందన్నారు ప్రభుత్వం జీఎస్టీ పై ఇచ్చిన అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు సామాన్య ప్రజలు బీమా చేసుకోవడానికి జీఎస్టీ 18 నుండి 0% కి ప్రభుత్వం తగ్గించిందన్నారు దీర్ఘకాలిక వ్యాధులు మందులకు సంబంధించి 12 నుండి ఐదు శాతం తగ్గించడం జరిగిందని చెప్పారు జిఎస్టి 2.0 గురించి సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 19 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ప్రభుత్వ కార్యాలయాలు రైతుసేవ కేంద్రాలు అంగన్ వాడీలు విద్యాసంస్థలు ఇలా ప్రతి చోట జీఎస్టీ పై అవగాహన కల్పిస్తున్నాము జిఎస్టి లో తగ్గిన రేట్లు ఆదాయాన్ని విద్య కోసం డిపాజిట్లు కోసం ప్రజలు వినియోగిస్తే కుటుంబాల సంతోషంగా ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి పి కిషోర్ బాబు శ్రీ ప్రసన్నాంజనేయ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు బత్తుల చందు మన్నెం త్రిమూర్తులు ఆటో యూనియన్ నాయకులు చక్రవర్తి ఆటో కార్మికులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పారిశుద్ధ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### బుదాల శ్రీనివాసరావ్

వినుకొండ అక్టోబర్ 16 : ఈపూరు పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులుని కలిసి మా సమస్యలు పరిష్కరించండి గత సంవత్సరం నుండి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఈనెల 1వ తారీఖున ఒక ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆంజనేయులుని కలిసి ఈపూరు పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు వారి బాధలు చెప్పుకున్నారని అలాగే పంచాయతీ రాజు మినిస్టర్ గారైనటువంటి రాష్ట్ర డిప్యూటీ సిఎమ్ పవన్ కళ్యాణ్ కి అలాగే పల్నాడు జిల్లా కలెక్టర్ కి అర్జీలు రూపంలో వినతి పత్రాలు ఇచ్చారని, కక్షగట్టినటువంటి ఈపూరు సర్పంచి కార్మికులను నోటికి వచ్చిన పదజాలాలతో మాట్లాడుతూ మీరు ఎవరికి అర్జీలు ఇచ్చినా ఎవరికి మీ సమస్యలు చెప్పినా చివరికి మీ సమస్యలు పరిష్కరించాల్సింది నేనేనని ఉన్నఫలంగా మిమ్ములను విధుల్లో నుంచి తొలగిస్తున్నానని పంచాయతీలో పనిచేస్తున్నటువంటి కొంతమంది కార్మికులను విదుల్లో నుంచి తొలగించి మీ దిక్కున చోట చెప్పుకోపోండి మీ చేతనేది చేసుకోండి ఏం చేసుకుంటారో చేసుకొండి అని చెప్పి కార్మికులను ఉన్నఫలంగా విధుల్లో నుంచి తొలగించటం దుర్మార్గమని గురువారం శివయ్య భవన్ ఏఐటీయూసీ ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఉద్యోగాల్లో నుంచి తీసేసినటువంటి కార్మికులతో ప్రెస్ మీట్ పెట్టడం జరిగిందని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు× అన్నారు. ఈ సందర్భంగా బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ "గజిటెడ్ ఆఫీసర్ల సైతం ఒక నెలలో జీతం రాక నెల ఆఖరయ్యేసరికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేటువంటి పరిస్థితి. గజిటెడ్ ఆఫీసర్లకు అలా ఉ ంటే ఏ గత్యంతరం లేక చాలీచాలని జీతంతో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకి సంవత్సరాలు పాటు జీతాలు ఇవ్వకపోతే ఎలా గడుస్థాయి అని 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చినా కూడా వీరికి జీతాలు ఇవ్వకుండా సున్నం కొన్నామని, బీచింగ్ కొట్టామని, వీధిలైట్లు వేశామని, కరెంట్ బిల్లు కట్టామని సాకులు చూపి పారిశుద్ధ కార్మికుల జీతాలు ఇవ్వటంలో నిర్లక్ష్యం ఇచ్చినటువంటి సర్పంచి వీరి సమస్యలు పట్టించుకోకపోతే శాసనసభ్యులుకి, డిప్యూటీ సీఎం కి, కలెక్టర్ కి, అర్జీలు రూపంలో వినతి పత్రాలు ఇవ్వడం తప్ప, అది ఎంతవరకు కరెక్ట్ అని విధుల్లో తొలగించినటువంటి కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలని అలాగే సంవత్సరాలు పాటు పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల చేయాలని లేని పక్షంలో విధుల్లో నుంచి తొలగించినటువంటి కార్మికులతో వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని బూదాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాచపూడి ఏసుపాదం, సంపెంగుల అబ్రహం రాజు, పచ్చిగొర్ల ఏసు, రాయబారం వందనం, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొండ్రముట్ల సుభాని, కొప్పరపు మల్లికార్జున, విధుల్లో నుండి తొలగించినటువంటి కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## డ్రోన్ నిఘా కెమెరాకు చిక్కిన పేకాటరాయుళ్లు



ఇంకొల్లు అక్టోబర్ 16 )బాపట్ల జిల్లా ఇంకొల్లు గ్రామ శివారులోని పొలాల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరాన్ని డ్రోన్ నిఘా గుర్తించింది. ఈ సమాచారంపై ఎస్ఐ సురేష్ గురువారం తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి నిర్వహించారు. దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.5,030 నగదును స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, డ్రోన్ సాయంతో గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సురేష్ హెచ్చరించారు.

## శ్రీ భ్రమరా జెనిత్ సిటీ వెంచర్ని పరిశీలించిన సిపిఐ ప్రతినిధులు

వినుకొండ అక్టోబర్ 16 శ్రీ భ్రమరా జన్నిత్ సిటీ వెంచర్ యాజమాన్యం, అచట నివసిస్తున్న ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. వీధి దీపాలు లేక "భ్రమరా వెంచర్ జెన్నిత్ సిటి" అంధకారమయమై పోయిందని అచటి ప్రజలు వాపోతున్నారు. రాత్రుల యందు ఇంటి నుండి బయటకు రావడానికి ఆచటి ప్రజలు భయపడుతున్నారు. రాత్రులందు సంచరించు విషసర్పాలు విషక్రిములు కీటకాదుల బారిన పడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. వినుకొండ ఏరియాలో "శ్రీ భ్రమరా జెన్నిత్ సిటీ వెంచర్" ఆవరణలో స్థానిక సిపిఐ బృందం పరిశీలన. రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన "శ్రీ భ్రమరా జన్నిత్ సిటీ వెంచర్ల" లో నివసిస్తున్న ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయం బయటపడింది. భ్రమరా వెంచర్ యాజమాన్యం అచ్చటి నివాస ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మారుతి వరప్రసాద్ అన్నారు."శ్రీ భ్రమరా జన్నిత్ సిటీ వెంచర్ యాజమాన్యం" రాష్ట్రవ్యాప్తంగా అనేక పట్టణాలలో వెంచర్లు వేసి ప్రచార బ్రోచర్లు పంపిణీ చేసి ప్రజలకు అనేక కలల సౌధాల గృహాల నిర్మాణాన్ని చేస్తామని అనేక హామీలు గుప్పించి గృహాలు నిర్మించారు. అలాగే పల్నాడు జిల్లా వినుకొండ నుండి మార్కాపురం వెళ్లే రోడ్డులో వినుకొండ మండలం చీకటీగల పాలెం గ్రామపంచాయతీ పరిధిలో వేసిన వెంచర్లో కూడా ప్రచార బ్రోచర్ల లో అనేక హామీలు గుప్పించి గృహ సముదాయాలను నిర్మించారు. ఎక్కువ భాగం గృహ సముదాయాలను అమ్ము కొన్న శ్రీ భ్రమర యాజమాన్యం కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకున్న తర్వాత అచటి నివాస గృహాల ప్రజల సమస్యలు పట్టించుకొనకుండా వదిలివేసిందని అన్నారు. స్థలములలో నివసిస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయటంలేదని స్థానిక సిపిఐ నాయకులను పరిశీలించమని ఆహ్వానించిన మేర సిపిఐ బృందం శ్రీ భ్రమరా జన్నిత్ సిటీలో నివసిస్తున్న ప్రజల సమస్యలు పరిశీలించారు. అచట నివసిస్తున్న ప్రజల సమస్యలను పూర్తిగా పరిశీలించిన మీదట భ్రమరా వెంచర్ యాజమాన్యం నివాస ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని యెడల శ్రీ భ్రమర యాజమాన్యం రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన వెంచర్లను పరిశీలించి ఆందోళన చేస్తామని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు పి. వెంకటేశ్వర్లు, ఎస్.కె మస్తాన్,జె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## పొన్నూరు ఆసుపత్రిలో రికార్డులు భద్రం

పొన్నూరు అక్టోబరు : పొన్నూరు ఆసుపత్రిలో రికార్డులు భద్రంగా ఉన్నాయని పొన్నూరు సి.హెచ్.సి వైద్య అధికారి ఫిరోజ్ ఖాన్ తెలిపారు. "ఆ ఒక్కటి... అడగొద్దు" శీర్షికన ఒక దిన పత్రికలో గురువారం ప్రచురితమైన వార్తపై ఆయన స్పందిస్తూ పొన్నూరు ఆసుపత్రిలో అన్ని రికార్డులు భద్రపరచడం జరిగిందన్నారు. నిధులకు సంబంధించిన కొన్ని ఫైల్స్ ఆడిట్ ఉన్నందున అప్పటిలో జూనియర్ అసిస్టెంట్ తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉండడం జరుగుతుందని, అత్యవసర మందులు అరుదుగా కొరత ఉన్నప్పుడు మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. మందుల కొనుగోలులో ఎవరైతే తక్కువ కొటేషన్ సమర్పిస్తారో వారి వద్ద మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రెండు వందల పడకల పైబడిన ఆసుపత్రులకు మాత్రమే టెండర్ పద్ధతి అమలులో ఉంటుందని, 30 పడకల ఆసుపత్రికి టెండర్ పద్ధతి వర్తించదని పేర్కొన్నారు. ఫార్మసీ విభాగానికి సంబంధించిన లెక్కలు, పత్రాలు కొనుగోలుకు సంబంధించిన వివరాలు అన్ని సరయిన విధంగా ఉంచడం జరిగిందని, ఆసుపత్రిలో ఎటువంటి దాపరికాలు, పక్షపాతములు, సిఫారుసులు లేవని వివరణ ఇచ్చారు.

# బాపట్లలో మాతృ మరణాలపై సబ్-డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సమావేశం



బాపట్ల అక్టోబర్16 )బాపట్ల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో మాతృ మరణాల అంశంపై గురువారం సబ్-డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ పాల్గొని, ప్రతి గర్భవతిని గర్భధారణం యొక్క మొదటి మూడు నెలల్లోనే తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, వారికి సరిగా పౌష్టికాహారం అందించడంలో అవగాహన కల్పించాలని, హై రిస్క్ గర్భవతిని గుర్తించిన వెంటనే హై రిస్క్ కేటగిరీ క్రింద నమోదు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించబడే పౌష్టికాహారం గురించి అవగాహన పెంపొందించడమే కాక, బాల్య వివాహాల వల్ల సంభవించే అనర్ధాల గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే సేవలను గురించి కూడా ప్రజలకు తెలియజేయాలని సూచనలు ఇచ్చారు. గర్భిణీ స్త్రీలు సకాలంలో కాన్పు చేయించుకునే విధంగా అవగాహన కల్పించుకోవడమూ, కాన్పు అనంతరం బిడ్డ డిశ్చార్జ్ అయ్యే సమయంలో బర్త్ సర్టిఫికెట్ అందజేయడం ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీ సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మావతి, డీ ఐ ఓ డాక్టర్ రత్నం మన్మోహన్, ఆఫీస్ సూపర్నెంట్ డాక్టర్ సిద్ధార్థ్, గైనకాలజిస్ట్ డాక్టర్ రామకృష్ణ హనుమాన్, ప్యాథాలజిస్ట్ డాక్టర్ రాజేష్, డాక్టర్ జయసింహ, డిపిహెచ్ ఎన్ సుగుణమ్మ, ఐసిడిఎస్ సిబ్బంది, సంబంధిత సూపర్వైజర్ స్టాఫ్, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ తో జెట్ స్పీడ్ తో అభివృద్ధి జరుగుతోంది

**దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు ఒక వరం..ఎమ్మెల్యే దగ్గుపాటి**

**కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ సభలో పాల్గొన్న దగ్గుపాటి.**

**గూగుల్ ఏఐ డేటా సెంటర్ దేశంలోనే ఒక ఐకాన్ గా ఉంటుదన్న దగ్గుపాటి**



కర్నూలు/అనంతపురం(విజయసారథి):డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రంలో జెట్ స్పీడ్ తో అభివృద్ధి జరుగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటికే నాలుగు రోజులుగా ప్రధాని సభ ఏర్పాట్లలో ఆయన పాల్గొన్నారు. ప్రధాని మోదీ రాయలసీమ ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయలసీమలోని పుణ్యక్షేత్రాల గురించే కాకుండా ప్రజల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. భారత దేశానికి ప్రధాన మంత్రి మోదీ, ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక వరం లాంటివా రన్నారు. వారు ప్రతి నిత్యం అభివృద్ధి కోసం పరితపిస్తున్న నాయకులన్నారు. అలాంటి ఇద్దరు గొప్ప నాయకులతో కలిసి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కృషితో గూగూల్ ఏఐ డేటా సెంటర్ ను విశాఖకు తీసుకొస్తున్నారన్నారు. ఈ సంస్థ రాకతో ఏపీకి ప్రపంచ పటంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో ప్రధాన మంత్రి సహకారంతో రాష్ట్రంలో మరిన్ని అద్భుతమైన ప్రాజెక్టులు వస్తాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కర్నూలు జిల్లాలో ప్రధాని మోడీ పర్యటన

**ముందస్తుగా లెఫ్ట్ నేతలు పలువురి గృహనిర్బంధం**

**విద్యార్థి సుగాలి ప్రీతి తల్లికి తప్పని నిర్బంధం**

కర్నూలు,అక్టోబర్16: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిల్లాలో పర్యస్తున్న నేపథ్యంలో పోలీసులు వామపక్ష నాయకుల పై ప్రజాసంఘాల నాయకులపై నిర్బంధాన్ని ప్రయోగించారు. గురువారం తెల్లవారుజామునే 4:30 గంటలకే వామపక్ష నాయకుల ఇళ్లను పోలీసులు ముట్టడించి గృహనిర్బంధం చేశారు. ఈ మేరకు సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి గౌసుదేశాయిని వన్ టౌన్ లోని ఆయన నివాస గృహ ప్రాంగణంలో నిర్బంధించారు. సిపిఐ జిల్లా నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సిపిఎం ఓల్డ్ టౌన్ నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, జిల్లా నాయకులు అలివేలు, సిఐటియు నాయకులు ప్రభాకర్ సాయిబాబా, షరీఫ్, కాజా, సిపిఐ నగర సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సోమన్న, దళిత విద్యార్థి సంఘాల నాయకులు మాల వెంకటేష్, ఓబులేసులను అరెస్టు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జిల్లా పర్యటనను నిరసిస్తూ గో బ్యాక్ మోడీ అంటూ సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని సిపిఐ నాయకులు కార్యకర్తలు చేపట్టారు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు నిరసనకారులను దౌర్జన్యంగా అరెస్టు చేసి మూడో పట్టణం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సిపిఐ కార్యకర్తలు స్టేషన్‌కు చేరుకొని అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని బైఠాయించి నినాదాలు చేశారు. ఇకపోతే విద్యార్థిని సుగాలి ప్రీతి అనుమానాస్పద మతి కేసులో న్యాయం చేయాలంటూ పోరాడుతున్న ఆమె తల్లి సుగాలి పార్వతిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సుగాలి పార్వతి ప్రధానిని కలుసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించాలని భావించారు. అయితే పలు భద్రతా కారణాలు చూపుతూ, ఆమెను ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆమెతో పాటు సుగాలి ప్రీతి కుటుంబ సభ్యులందరినీ పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు.

# బాపట్ల జిల్లా నూతన అదనపు కలెక్టర్‌ను జిల్లా ఎస్పీ ఘన స్వాగతం

బాపట్ల, అక్టోబర్ 16 బాపట్ల జిల్లా నూతన అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి. భావన ఐఏఎస్ గురువారం స్థానిక జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఇద్దరూ పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

బాపట్ల ఆగస్టు 16:ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కు చెందిన బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల లో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం వర్ణరమణీయ నృత్య ప్రదర్శనతో ప్రారంభమైంది. తద్వారా శ్రోతలలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. అనంతరం సాంప్రదాయ విధానంగా జ్యోతి ప్రజ్వలన చేసి, విశ్వవిద్యాలయ గీతంతో కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అసోసియేట్ డీన్ డా. ఎం. సర్దార్ బేగ్ ప్రసంగిస్తూ, ప్రపంచ ఆహార దినోత్సవం 1979లో ప్రారంభించబడినదన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతోందని తెలిపారు. ఆహార భద్రత అవగాహన పెంచే ప్రయత్నాల్లో భాగంగా, ఆహారాన్ని వృథా చేయకుండా సంరక్షించుకోవాలని సూచించారు.విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రపంచ ఆహార దినోత్సవ ప్రాముఖ్యతపై ఆసక్తికరమైన ప్రసంగాలు చేశారు.వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూనారాణి మాట్లాడుతూ, ఆహార ఉత్పత్తిలో మట్టికి ఉండే ప్రాధాన్యతను వివరించారు. మట్టిలో ఉన్న ఖనిజాలు, పోషకాల వల్ల మొక్కల పెరుగుదల మరియు ఆహార నాణ్యత మెరుగవుతుందని వివరించారు.వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డా. డీ.డి. స్మిత్ మాట్లాడుతూ ఆహార రంగంలో సుస్థిరమైన ఆహార



వ్యవస్థల అభివృద్ధికి విద్యార్థులు దోహదం అందించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ పి. వెంకటరామ్ రెడ్డి ప్రత్యేక ప్రసంగం అందించారు. వారి ఆశీర్వాద్ బ్రాండ్ వివిధ రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా ఎలా పిండి పదార్థాలను సరఫరా చేస్తుందో వివరించారు. ఐటీసీ సంస్థకు చెందిన ఇతర ఉత్పత్తుల గురించి కూడా వివరించారు.కార్యక్రమంలో వివిధ నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడమైనది. ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరించారు.కార్యక్రమం ముగింపులో సహాయ ప్రొఫెసర్ ఓఎస్ఏ డాక్టర్ బ్లెస్సీ సాగర్ ధన్యవాదాల పలుకుతూ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థుల పాల్గొనడాన్ని అభినందించారు.

# మిర్చియార్డులో కలెక్టర్ పరిశీలన

**మిర్చి కొనుగోళ్లపై ఆరా**

గుంటూరు,అక్టోబర్16: రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. గుంటూరు మిర్చి యార్డులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి గురువారం పర్యటించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలు పరిశీలించారు. రైతు నుండి ఎగుమతిదారు వరకు జరిగే పక్రియను వారు స్వయంగా తనిఖీ చేశారు.బిడ్డింగ్ రూమ్ ను పరిశీలించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్ ఛార్జ్ సుబ్రహ్మణ్యం, వ్యాపారులు వివరించారు. మిర్చి యార్డులో రైతులు స్వయంగా విక్రయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 415 మంది ట్రేడర్లు ఉన్నారని తెలిపారు. మార్కెట్ ధరకు అనుగుణంగా ఎగుమతి ధరలు ఉంటాయని వివరించారు. పంట కాలంలో రెండు లక్షల బస్తాల వరకు సరుకు వస్తుందని, మిగిలిన కాలంలో యాభై వేల బస్తాల వరకు వస్తాయని చెప్పారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. తేజ రకం ఎగుమతుల్లో ప్రధానమైనది పేర్కొన్నారు. 334, 341 రకం స్థానిక వినియోగానికి ఉపయోగిస్తారని తెలిపారు. గత ఏడాది దిగుబడులు ఎక్కువగా ఉండటం, నాణ్యత కొంత మేర తక్కువగా ఉండటం వలన ధరలు తక్కువగా ఉన్నాయని వివరించారు.

# షమ్మా వర్షిప్ సెంటర్ లో ఉచిత వైద్య శిబిరము




కాకినాడ అక్టోబర్ 16 )మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సంస్థ కాకినాడ జిల్లా ఆధ్వర్యములో కాకినాడ నగరం పాతబస్ స్టాండు సమీపములో ఉన్న కచేరిపేట లో యహోవా షమ్మా వర్షిప్ సెంటర్ లో ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ఎం పీ జె సంస్థ అధ్యక్షులు హలీమ్ అధ్యక్షత వహించగా చర్చి పాస్టర్ మోసెస్ బ్రెన్ హాంకే ముఖ్య అతిధిగా పాల్గొని రిబ్బను కత్తిరించి ప్రారంభించారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి ఐదు రకాల వైద్య సేవలు అందించడం జరిగినది. సాదా వైద్యానికి వైద్య నిపుణులు డా. ఎస్ ఎం నజ్ముద్దీన్ గారు, ఎముకల వైద్యానికి నిపుణులు మణికుమార్ గారు, స్త్రీ సంభదిత వైద్య నిపుణులు డా. సౌజన్య గారు, కంటి వైద్య నిపుణ డా.ఎండి. నవీదుల్ హుస్సేన్ గారు, దంత వైద్య నిపుణులు డా.దొర్ల యేసుకుమారి గారు హ విజయవంతముగా తమ వైద్య సేవలు పేద ప్రజలకు అందించారు. ఈ శిబిరానికి వివిధ ప్రాం? నుండి సుమారు 200 మంది రోగులు హాజరై సంతృప్తిని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఖీ ॥ అవసరమున్న వారందరికి ఉచిత మందుల ను ఎం పీ జె సంస్థ ద్వారా పంపిణీచేసారు. 5 ఎ - డాక్టర్ల తో పాటు వారి సిబ్బంది 10 మంది హాజారైయ్యారు. ఈ వైద్య శిబిరాన్ని సందర్శించడానికి వివిధ పుర ప్రముఖులు, సేవా సంస్థల సభ్యులు హాజారైయ్యారు. ఈ వైద్య సేవలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభమై మధ్యాన్నము 1గం.కు ముగిసినది.ఈ కార్యక్రమానికి మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సభ్యులు 40 మంది వరకు హాజారై విజ వంతము చేసారు. ఈ కార్యక్రమంలో ఎండి షర్మిల, పి అనుపమ, ఎండి ఉస్మాన్ షబ్బీర్, ఎస్.కె నూర్ అబ్దుల్లా, షహీర్ బేగం, మరియు కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ



కాకినాడ అక్టోబర్ 16 పిఠాపురం పట్టణంలో రవాణా శాఖ, రెవెన్యూ, కమర్షియల్ టాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు చేతుల మీదుగా పచ్చ జెండా ఊపి ప్రారంభి ంచారు.పిఠాపురం బైపాస్ రోడ్డు నందు శ్రీకుక్కుటేశ్వర స్వామి గుడి వద్ద నుండి ఉప్పాడ జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ మరియు మోటార్ వెహికల్స్ టాక్సీలతో ర్యాలీ నిర్వహించా .ఈ సందర్భంగా ఉప్పడ బస్టాండ్ జంక్షన్లో ఏర్పాటు చేసిన సభలో తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా జీఎస్టీని పెంచడం తప్ప తగ్గించే పరిస్థితి ఎప్పుడు కనబడలేదని మొట్టమొదటిసారిగా కుటమి ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించిందని తెలియజేశారు. పిఠాపురం శాసనసభ్యులు ఒ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో పిఠాపురం పట్టణాన్ని మరియు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అదేవిధంగా మత్స్యకారుల సమస్యలు త్వరలోనే పరిష్కారం అయ్యేల డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని వారికి అండగా ఉంటామని అదేవిధంగా ఎస్.సి.జె.డ్ భూములు తిరిగి రైతులకు ఇవ్వడం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో జరిగిందని తెలిపారు.పిఠాపురం నియోజకవర్గంలో ప్రజలు ప్రతి ఒక్కరు నిత్యవసర సరుకులు మధ్యతరగతి కుటుంబాలు గమనించి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పథకాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకొని మీ లావాదేవీలు కొనసాగించాలని తెలియజేశారు.

# మద్యం కేసులలోని వ్యక్తుల బైండోవర్

వినుకొండ అక్టోబర్ 16 ఇన్చార్జి ఈపూర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం (సుంకం చెల్లించని మద్యం) కు సంబందించిన కేసులలొ వున్న బొల్లాపల్లి మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన ఒకరిని, అలవల గ్రామానికి చెందిన ఇద్దరిని , అయ్యన్నపాలెం గ్రామం కు చెందిన ఒక వ్యక్తిని, బొల్లాపల్లి మండల తహసీల్దార్ వారి వద్ద బైండోవర్ చేయడం జరిగింది. మద్యం దుకాణాల నిర్వాహకులు "ఏపీ ఎక్సైజ్ సురక్ష " యాప్ ద్వారా మద్యం సీసాలను స్కాన్ చేసి విక్రయించాలని,ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సర్కిల్ పరిధి లో నాటు సారాయి, అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలు మొదలగు నేరముల గురించి ఎలాంటి సమాచారం వున్నా తెలుపవలసిందని, తెలిపిన వారి వివరాలు గొప్యం గా ఉంచడం జరుగుతుంది అని ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై దీపావళి శోభ

**19న ధనత్రయోదశిన శ్రీమహాలక్ష్మీయాగం**

**నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఇవో**

విజయవాడ,అక్టోబరు16: విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం దీపావళి శోభను సంతరించుకుంది. ఈ నెల 19వ తేదీన ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20వ తేదీన దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మి పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు ఇవో వివరించారు. కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరుగుతున్నట్లు వెల్లడించారు.ఈ నెల 23వ తేదీన గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. ఈ నేపథ్యంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. నూతన క్యాలెండర్‌ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదల చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి దుర్గమ్మ మండల దీక్షాధారణలు ప్రారంభం అవుతాయని తెలిపారు. నవంబర్ 21వ తేదీ నుంచి దుర్గమ్మ అర్ధమండల దీక్షా ధారణలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు.

# రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం

**దుండగుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

గుంటూరు,అక్టోబర్16: రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం చేసిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం గుంటూరు స్టేషన్‌కు చేరుకున్న సంత్రగాచి స్పెషల్ రైలులోని మహిళా బోగీలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీ కెమెరాల సాయంతో నిందితుడిని గుర్తించారు. తెనాలి స్టేషన్‌లో గుంటూరు రైల్వే పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. ఓ మహిళ సోమవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో సంత్రగాచి స్పెషల్ రైలు మహిళా బోగీలో ఎక్కారు. గుంటూరు వచ్చేసరికి ఆ భోగిలో ప్రయాణికులు ఎవరూ లేరు. ఆమె మాత్రమే మిగిలారు. రన్నింగ్ ట్రైన్‌లో మహిళ భోగికి ప్రవేశించాడు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com